


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 29 సెప్టెంబర్ 2025

పేజీలు 16




# 'చెత్త' మునిసిపాలిటీ

- ఇలా అయితే రోగాలు రావా మరీ!
- ఇళ్లు దేవాలయాల మధ్యే చెత్త డంపింగ్
- ఇళ్లలోకి ప్రవేశిస్తున్న చెత్తాచెదారం
- భక్తులకు తీవ్ర అసౌకర్యంగా మారిన వైనం
- వర్షం వస్తే దుర్వాసనతోనే జీవనం
- ధర్మవరం మునిసిపాలిటీ తీరిది..

**అది.. ధర్మవరం పట్టణంలోని లోనికోట ప్రాంతం.. ఈ ప్రాంతం.. చెరువుకి ఆనుకొని వందలాది కుటుంబాలతో పాటు.. వివిధ దేవాలయాలు పిరమిడ్ ధ్యాన కేంద్రం మధ్యన ఉంది. ఇక్కడికి బంధువులు భక్తులు రావాలన్న స్థానికులు నిత్యం తిరగాలన్న మొదట దుర్వాసన వెదజల్లే చెత్తాచెదారాన్ని దర్శించుకోవాల్సిన దౌర్భాగ్యం అక్కడ ఎదురవుతుంది. అంతేకాదు.. గాలి వచ్చిందంటే చాలు ఇల్లు, దేవాలయాలలోకి చెత్తాచెదారం చేరి ఆ ప్రాంతం కలుషిత వాతావరణంగా మారుతోంది.**

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్**




దుర్వాసనతో కూడిన చెత్తాచెదారం మధ్య జీవిస్తున్నా.. మునిసిపాలిటీ యంత్రాంగం శాశ్వత పరిష్కారం చూపి ఆ పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోకపోవడంతో అనారోగ్యాలు గురయ్యే పరిస్థితి అక్కడ నెలకొంది. వారంతా ఊర జనమే కదా... మా ఇంటి జనం కాదు కదా అనుకున్నట్టుందేమో... మున్సిపాలిటీ యంత్రాంగం అనుకున్నట్లుగానే ఆ ప్రాంతాన్ని ఆ ప్రాంతాన్ని అపరిశుభ్రతకు నిలయంగా మారుస్తున్నారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యం కారణంగా ఆ ప్రాంతం లో రాకపోకలు సాగించే భక్తులు ప్రజలు ముక్కు మూసుకుని కాలం గడిపే పరిస్థితి గడపడం దౌర్భాగ్యంగా మారింది.

**ఇళ్లు, దేవాలయాల మధ్య చెత్త నిలువ..**

లోని కోట, యాదవ వీధికి ఆనుకొని చెరువు ఉంది. అక్కడ పెద్దమ్మ, శ్రీ కృష్ణ, వినాయక దేవాలయాలతో పాటు అత్యంత ఆహ్లాదకరంగా పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని నిర్మించారు. దీంతో వందలాదిమంది భక్తులు దేవాలయాలను సందర్శించడమే కాకుండా మానసిక ప్రశాంతత కోసం పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని సందర్శిస్తుంటారు.

మిగతా 2లో



| No | Name of the work | Est Amount |
|---|---|---|
| 1 | Filling of BT Patches at various places from 36 to 40 divisions in Ananthapuram Municipal Corporation. | 8 |
| 2 | Filling of BT Patches at Ashok nagar 4th cross in Ananthapuram Municipal Corporation | 8.5 |
| 3 | Filling of BT Patches at Jesus nagar area in Ananthapuram Municipal Corporation. | 7.6 |
| | | 24.1 |

# ఉలకరు.. పలకరు..

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో 24 లక్షల రూపాయలతో అంతర్గత రహదారులకు చేసిన మరమ్మతులు పది రోజులు కూడా ఉండనంత నాసిరకంగా ఉంటే కమిషనర్ స్పందించకపోవడం గ్రహనీయం. ప్రజా ధనం అంటే నగరపాలక సంస్థ అధికారులకు ఎందుకో అంత ఉదాసీనత..? ఒకటి కాదు రెండు కాదు లక్ష తక్కువ పాతిక లక్షలతో చేపట్టిన పనులు ఇంత అధ్వానంగా ఉంటే స్పందించకపోవడం ఏమిటి.. ఎలాంటి చర్యలు తీసుకుంటారు..? అనంత నగర ప్రజలకు స్పష్టత, సమాధానం ఇచ్చి తీరాల్సిందే.**

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్**

శ్రీనగర్ కాలనీలో మరమ్మతు చేసిన పది రోజులకే కంకర తేలిన రహదారి

## రూ. 24 లక్షల నిధులతో చేపట్టిన మరమ్మతు పనులు నాసీరకం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన పట్ల నగరపాలక సంస్థ అధికారుల చిత్తశుద్ధి ఇది...

## నేటి దినపత్రిక సూర్య ప్యాచ్ వర్క్‌లోను బొక్కేశారు.. శీర్షికన కథనం ప్రచురించి వారమైన స్పందించని కమిషనర్...

ప్రజాధనం అంటే అంత ఉదాసీనత ఎందుకో..?

నగర ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందే..

04

## ఛండీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన.. లేపాక్షి దుర్గాదేవి అమ్మవారు..

**కిటకిటలాడిన దేవాలయం ...**

**అన్నదానం నిర్వహించిన చైర్మన్ రమానందన్ ....**



**లేపాక్షి మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర ఆలయం లో వెలసిన దుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక అలంకరణ లో ఏడవ రోజు రోజు అయిన ఆదివారం నాడు భక్తులకు చండీ దేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వ ర్యంలో అర్చకులు శ్రీనివాస్ కుమార్‌లు, లక్ష్మీ నరసింహశర్మలు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని చండి దేవిగా ఆలయ అర్చకులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ఓ ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు. ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయానికి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి వేలాది గా పర్యాటకులు తరలివచ్చారు లేపాక్షి దేవాలయం కిటికీట లాడింది. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఈవో నరసింహమూర్తితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సమస్యలపై స్పీకర్ అయ్యన్నకు ఎమ్మెల్యే వినతి

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలపై శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందజేశారు. శింగనమల మండల కేంద్రంలోని బస్టాండ్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా వినతి చేశారు. మండలంలోని ఉల్లికల్లు, ఉల్లికంటపల్లి గ్రామాల వరద ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణ పరిహారం మంజూరు చేయాలని కోరారు. నార్పల మండల కేంద్రంలో కొత్తగా బస్టాండ్ ఏర్పాటు చేయవలసిందిగా వినతి చేశారు. నార్పల, బుక్కరాయసముద్రం మండల కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరారు. గండికోట, పుట్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా దాదాపు 35 వేల ఎకరాలకు సాగునీరు, పుట్లూరు, యల్లనూరు మండలాల పరిధిలోని గ్రామ ప్రజలకు తాగునీరు అందుతుందని తెలిపారు. బుక్కరాయసముద్రం మండలంలోని అనంతసాగర్ కాలనీ, విజయనగర కాలనీ ప్రజలకు

మిగతా 3లో

# వ్యవసాయ విద్యుత్ మోటార్ స్టార్టర్ చోరీ

## పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలంలోని గ్రామదట్ల సర్వే నెంబర్ 16-1 లో తాను గుత్తకు సాగుచేస్తున్న పొలంలో శనివారం రాత్రి వ్యవసాయ విద్యుత్ మోటార్ స్టార్టర్ చోరీకు గురైనట్లు టి.వీరాపురం గ్రామానికి చెందిన రైతు సుగ్గప్ప గారి మల్లికార్జున ఆదివారం తెలిపారు. కణేకల్లు క్రాస్ కు చెందిన కావలి జయరాం తోటను తాను గుత్తకు చేస్తున్నానన్నారు. గత 6 నెలల క్రితం 5 బండిల్స్ డ్రిప్ వైర్లు చోరీకి గురికాగా పోలీసులకు పిర్యాదు చేయడానికి భూయజమాని సమ్మతించలేదన్నారు. దొంగ నేడు కాకపోతే రేపు దొరకతాడు అనడం తో పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్నారు. అయితే శనివారం రాత్రి మరొక్కసారి వ్యవసాయ మోటార్ కు సంబందించిన స్టార్టర్ బాక్స్ మొత్తం చోరీ వేసినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. పదే పదే వ్యవసాయ పరికరాలు చోరీ జరుగుతుంటే రైతులు పంటలు పండించడం ఎలా సాధ్యపడుతుందని వాపోయారు. వ్యవసాయ తోటల్లో చోరీకి పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తద్వారా రైతులకు అండగా నిలవాలని పోలీసులకు పిర్యాదు చేసినట్లు రైతు మల్లికార్జున తెలిపారు.

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడి

## ఏడుగురు పై కేసు నమోదు

## రూ.39,350ల నగదు, 4ద్విచక్ర వాహనాలు స్వాధీనం



గుత్తి, మేజర్ న్యూస్ : పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి నగదు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గుత్తి సిఐ రామరావు వివరాలు తెలిపిన మేరకు మండలంలోని జక్కలచేరువు శివారులో సూర్యప్రకాష్ రెడ్డి తోటలో కొందరు పేకాట అడుతున్నారని అందిన సమాచారంతో సిఐ రామరావు పోలీసు సిబ్బందితో ఆదివారం మధ్యాహ్నం సమయంలో దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు ని అరెస్ట్ చేశారు వారి వద్ద నుంచి రూ.39,350ల నగదు, నాలుగు ద్వీచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేకమైన పేకాట, మట్కా లాంటి అసాంఘిక పనులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

# అండర్ 16 దసరా కప్ టోర్నమెంట్ ప్రారంభం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గం రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ క్రికెట్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో ఒకటో తారీకు వరకు మ్యాచులు జరుగనున్నాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదటిగా గోపి, మాజీ పట్టణ కన్వీనర్ డిష్ మురళి టాస్ వేచి మ్యాచ్ ప్రారంభించారు. ముఖ్యంగా ఈ టోర్నమెంట్లో పాల్గొని టీం ల పేర్లు అమిలినేని సురేంద్రబాబు, అవినాష్, గోపి యశ్వంత్, ధర్మతేజ పేర్లు ఉండడం ప్రత్యేకత, మొదటి మ్యాచ్ సురేంద్రబాబు 11 వర్సెస్ గోపి 11 మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ ప్రారంభోత్సవానికి గోపి, మాజీ పట్టణ కన్వీనర్ డిష్ మురళి, అనిల్ యాదవ్ రావడం ఎంతో సంతోషకరమని క్రికెట్ కోచ్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# మహా ఛండీదేవి అలంకారంలో... ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో పలు ఆలయాల్లో విజయదశమి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కొండ దిగువున వెలసిన దేవాంగుల కులదైవం ఉరగాద్రి చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు మహా చండి దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్, ట్రష్టి కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఆశ్వీయుజ శుద్ధ షష్టి ఆదివారం వేకువ జామునే అమ్మవారిని మహా చండి దేవి రూపంలో అందంగా అలంకరించి కొలువుదీర్చారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం తీసుకొని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమతులు తీసుకోమంటే... అధికారంలో ఉన్నామంటున్నారు..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : ప్రభుత్వ నిబంధనలు పాటించి అనుమతులు తీసుకొని లేఅవుట్లు వేయాలని అధికారులు పదే పదే చెబుతున్నా.. అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామపంచాయతీలో కొందరు టిడిపి నాయకులు మాత్రం అవేమీ లెక్కచేయకుండా మాకు ఎలాంటి అనుమతులు అవసరం లేదు... పార్టీ అధికారంలో ఉంది.. మా నాయకుల అండ ఉందంటూ. నిబంధనలు గాలికి వదిలేసి.. సంపాదనే లక్ష్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటున్నారు. గతంలో కూడా ఇదే పంచాయతీలో కొందరు టిడిపి నాయకులు అనుమతులు లేకుండా ఓ ప్రముఖ స్కూల్ సమీపంలోని ఎకరా వ్యవసాయ భూమిలో ల్యాండ్ కన్వర్షన్, అహు డా అప్రూవల్ లేకుండా లేఅవుట్ వేసి.. ప్లాట్లు విభజించి విక్రయాలు జరిపారు. అప్పుడు సూర్య పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మరలా ఇప్పుడు అదే రీతిలో కొందరు టిడిపి నాయకులు.. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి... తక్కువ ధరకి మరోచోట వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి.. ల్యాండ్ కన్వర్షన్, అహుడా అప్రూవల్, పంచాయతీ అనుమతులు లేకుండానే ఆ స్థలంలో లేఅవుట్ వేసి విక్రయాలకు తెర లేపారు.స్థానిక పంచాయతీ అధికారులు అనుమతులు తీసుకోమని చెప్పగా.. అధికారంలో ఉన్నాము... మేము వ్యాపారం చేసుకోవద్దా.. అంటూ పార్టీ నాయకుల పేర్లు వాడేస్తున్నారు. పార్టీ ముఖ్య నాయకులు కూడా నిబంధనలు పాటించి లేఅవుట్లు వేసుకోవాలని.. పార్టీకి, ప్రజా ప్రతినిధికి చెడ్డ పేరు రాకుండా చేసుకోవాలని.. అనేకమార్లు సమావేశాలలో గ్రామస్థాయి నాయకులకు తెలియజేసిన వారిలో మార్పు కనిపించడం లేదు. పత్రికల్లో కథనాలు వచ్చిన .. ఏమవుతుందిలే .. నోటీసులు ఇస్తారు.. అంతే కదా.. మళ్లి మన వ్యాపారం చేసుకుందాం.. అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా టిడిపి నియోజకవర్గ ముఖ్య నాయకులు ఇలాంటి వాటిపై దృష్టిలో పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

# ' చెత్త' మునిసిపాలిటీ

▸▸ మొదటి పేజీ తరువాయి

అటువంటి దేవాలయాల మధ్య చెత్తను డంపింగ్ చేయడం వల్ల భక్తులకు తీవ్ర అసౌకర్యంగా మారింది. అంతేకాకుండా లోని కోట ప్రాంత వాసులు కూడా అదే ప్రాంతం నుంచి రాకపోకలు సాగిస్తుండడం వల్ల అడ్డంకి కేంద్రానికి రాగానే ముక్కున వేలు వసుకునే పరిస్థితి రాక తప్పడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే దుర్వాసన వెదజల్లే చెత్తాచెదారం మధ్యనే భక్తులు ఇటు ఆ ప్రాంత వాసులు జీవనం కొనసాగించే పరిస్థితిరావడం తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది.

### వర్షం వచ్చిందంటే.. దుర్వాసనతో పాటు పాముల బెడద..

దేవాలయాలు ఇండ్ల మధ్య చెత్త చెదరని నిలువ ఉంచడం వల్ల వర్షాకాలం పూర్తిగా తడిసి దుర్వాసన ఏర్పడుతోంది. చెత్త చెదారం చేయడం వల్ల అపరిశుభ్రత నెలకొని పాములు సైతం విచ్చలవిడిగా సంచరిస్తున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ యంత్రాంగం కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రిపూట ఆ ప్రాంతంలో సంచరించాలంటే పాములు ఎక్కడ కాటు వేస్తాయో నన్న భయం ప్రాంతవాసుల్లో నెలకొంది. అందుకే అది పూట అక్కడ సంచరించాలంటేనే భయకంపితులయ్యే పరిస్థితి ఆ ప్రాంత వాసుల్లో ఏర్పడింది.

### ఇళ్లల్లోకి తిరిగి చెత్తాచెదారం....

ఇండ్లు దేవాలయాల మధ్య చెత్త చెదరని నిలువ ఉంచడం వల్ల పెద్దగాలి వీసిందంటే ఆ చెత్త చెదారమంతా తిరిగి ఇళ్లలోకి ప్రవేశించి కలుషితమైన వాతావరణానికి హేతువవుతోంది. ఇలా అపరిశుభ్రత నెలకొనడం వల్ల ఆ ప్రాంత ప్రజలు తీసుకునే ఆహారంపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి అక్కడ ఏర్పడుతోంది. ఇటు ఇళ్లలో ప్రవేశించే చెత్తాచెదారం వల్ల అపరిశుభ్రత నెలకొనడం నిలువ చేసే చెత్త చెదారం వల్ల దుర్వాసన ఏర్పడి అనారోగ్యాలు సోకే ప్రమాదం ఏర్పడుతోంది. మున్సిపాలిటీ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా లోని కోట, యాదవ్ వీధి చెందిన వందలాదిమంది ప్రజలు చెత్త చెదారం వల్ల తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది.



### చెత్తాచెదారని తొలగించి ఆరోగ్యాన్ని కాపాడండి : సూరి

ఇండ్లు దేవాలయాలకు చెత్త చెదారాన్ని నిలువ చేయడం వల్ల అపరిశుభ్రత ఏర్పడడమే కాకుండా వాటి వల్ల ఆ ప్రాంతవాసులందరికీ దుర్వాసన ఏర్పడు తుంది. దీంతో అటు పరిశుభ్రతతో పాటు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతోంది. మునిసిపాలిటీ యంత్రాంగం ఇప్పటికైనా చొరవ చూపి మా ప్రాంతాన్ని పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలి.

### అపరిశుభ్రత వల్ల పాముల బెడద... లక్ష్మీ పిరమిడ్ ధ్యాన కేంద్ర భక్తురాలు



పిరమిడ్ ధ్యాన కేంద్రానికి నిత్యం వందలాదిమంది వచ్చి పోతుంటాం.. ఇలా వచ్చి పోయే ప్రతిసారి చెత్త చెదారం దుర్వాసన మధ్య ప్రయాణించడం వల్ల అనారోగ్యాలు సంభవించే పరిస్థితి ఏర్పడుతుంది. వీటితోపాటు అపరిశుభ్రత వల్ల పాములు విపరీతంగా సెంచరీస్తూ భయకంపితులను చేస్తోంది. మున్సిపాలిటీ యంత్రాంగం చొరవచూపి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూడాలి.

# పోలీసుల అండతో కూటమి నేతల దౌర్జన్యం మంచిది కాదు

## వైఫల్యాలు ప్రశ్నిస్తే బెదిరింపులా? : మాజీ ఎంపీ తలారి రంగయ్య



కుందుర్పి, మేజర్ న్యూస్ : పోలీసుల సహాయంతో కూటమినేతల దౌర్జన్యాలు సమంజసం కాదని ఏవైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా వ్యవహరించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు.మండల కేంద్రమైన కుందుర్పిలో మాజీమండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి స్వగృహంలో వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంతరాయుడు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల అం డతో మండల పరిధిలోని జంబుగుంపల గ్రామంలో కూటమి నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. అదే గ్రామానికి చెందిన గొల్లశ్యామల, గొల్ల లక్ష్మి దొడ్డయ్యలకు సంబంధించిన సర్వేనెంబర్ 110లో 4.5 ఎకరాలు భూమి ఉన్నది. అలాగేపక్కనే ఉన్న సర్వేనెంబర్ 109 లో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ. దౌర్జన్యంగా సర్వేనెంబర్ 110 లో ఉన్న పట్టాభూమి 4.5 ఎకరాల భూమిలోని రాస్తా వదలాలంటూ కూటమినేతలు జెసిబి సహాయంతో దౌర్జన్యంగా రస్తా ఏర్పాటుకు ప్రయత్నించారని, ఆసమయంలో మహిళలు జెసిపికి అడ్డం రాగా తెలుగుదేశంపార్టీ నాయకులు మహిళలని కూడా చూడకుండా వారి చేయిపట్టుకొని లాగేసిపడేసి మీ అంతూ చూస్తామంటూ వారికి వార్నింగ్ ఇవ్వటం ఏంటని తలారిరంగయ్య ప్రశ్నించారు. ఏదిఏమైనా దౌర్జన్యాలు చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే సంప్రదాయం మంచిది కదాన్నారు. గొల్లశ్యామల,లక్ష్మి కుటుంబాలకు న్యాయం కోసం ఉన్నత అధికారులు దృష్టి సమస్యను తీసుకోపోతాం అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కేంచంపల్లి పాలాక్షి, వైసీపీ నాయకులు వన్నూర్ రెడ్డి, మహేంద్ర, కలిగులిమి నాగరాజు, అంతవులా, యస్ సి సెల్ నాయకులు తిప్పేస్వామి, సర్పంచులు మసాలా జగన్, ప్రభాకర్, గంగాధర, వైసిపి మరియు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికి డిజిటల్ బుక్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలనుసారం గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై వెంకటరామ రెడ్డి మరియు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ భవాని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలవడానికి డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం వైవిఆర్ క్యాంప్ ఆఫీస్ నందు డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, అధికారులు అన్యాయంగా వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక, బుక్లో పొందుపరిచిన వివరాలను చట్ట పరిధిలో విచారించి, న్యాయం చేసేలా మాజీ సీఎం జగన్ చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల కన్వీనర్లు కౌన్సిలర్లు సర్పంచులు, ఎంపిటిసిలో అనుబంధ సంఘ నాయకులు వార్డు ఇన్చార్జిలు, రైతు సంఘం నాయకులు, పోలింగ్ బూత్ మెంబర్లు, గ్రామ వార్డు మెంబర్లు, మైనార్టీ నాయకులు, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

కూడేరు మేజర్ న్యూస్ :కూ డేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003- 2004 బ్యాచ్ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడేరు లో కలిశారు. ముందుగా వారుకు విద్యాబోధన నేర్పించిన గురువులకు గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అంటూ పాదాభివందనం చేశారు. అప్పటి పాఠశాల హెచ్ఎం నబి రసూల్, ఉపాధ్యాయులు సౌభాగ్యమ్మ శ్రీనివాసులు చలమయ్య నాయుడు అలివేలమ్మ శివ శంకర్, రామాంజనేయులు కూ శాలువాలు కప్పి పూల హారాలతో సత్కరించారు. 22 సంవత్సరాల తర్వాత అందరూ ఒక చోట కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన వృత్తిలో స్థిరపడినట్లు, కుటుంబం, పెళ్లి , పిల్లలు తో చాలా సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నట్లు మాట్లాడుకున్నారు. పూర్వపు విద్యార్థుల దాతృత్వంలి ఇటీవల అరవకూరు గ్రామానికి చెందిన మిత్రుడు



శివరాజ్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. అలాగే కమ్మూరు గ్రామానికి చెందిన తోటి విద్యార్థి భర్త చనిపోవడంతో ఆమెకు 20వేల ఆర్థిక సహాయం అందజేసి వారి దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 -4 పూర్వపు విద్యార్థులు. అప్పటి పాఠశాల హెచ్ఎం నబి రసూల్, ఉపాధ్యాయులు, సౌభాగ్యమ్మ శ్రీనివాసులు, చలమయ్య నాయుడు అలివేలమ్మ శివ శంకర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛండీయాగం పూజలు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండలం పరిధిలోని సిద్దారంపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విశాలాక్షి అమ్మవారి శరన్నవరాత్రులు పురస్కరించుకొని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి



రామలింగారెడ్డి . సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో 7వ రోజు మహా చండి దేవి అలంకరణలో స్వామి వారికి పూజ, అభిషేక కార్యక్రమం, మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దారంపురం సాగునీటి సంఘము ప్రెసిడెంట్ కలుగూరి పెద్ద శివయ్య,జిల్లా పరిషత్ స్కూల్ చైర్మన్ లింగమయ్య, ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ అంజి, భక్తదులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పీకర్ అయ్యన్నకు ఎమ్మెల్యే వినతి

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం నగరపాలక సంస్థ తరపున తాగునీటి సరఫరా సౌకర్యం కల్పించవలసిందిగా కోరారు. బుక్కరాయసముద్రం మండలంలోని పలు కాలనీలలో నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వవలసిందిగా వినతి చేశారు.సమస్యలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## శ్రీ మహా ఛండీ దేవి అలంకారంలో తగ్గుపర్తమ్మ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలిసిన తగ్గుపర్తమ్మ శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలంకరించి శ్రీ మహా చండీ రూపంలో కొలువు తీర్చారు. అనంతరం మహిళా భక్తులు అమ్మ వారి కీర్తనలు, శ్లోకాలు చదివి వినిపించారు, పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులు, అమ్మవారని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## బూదిగుమ్మలో శ్రీ ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు శ్రీ ధనలక్ష్మి (మహాలక్ష్మి) అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి శ్రీధనలక్ష్మి (మహాలక్ష్మి) రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదివారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు మనిగే గోత్రం దాసరి దొన స్వామి భార్య లక్ష్మీదేవి వారి కుటుంబ సభ్యులు (రామ సాగరంగ్రామం).



## నరసాపురం, కాలువపల్లి గ్రామంలో పెద్దమ్మ, మారెమ్మ దేవతలకు పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో నరసాపురం, కాలువపల్లి గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మ, మారెమ్మ దేవాలయంలో ఆదివారం పూజా కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మ, మారెమ్మ దేవతలకు ఉదయం నుండి పూజలు, అభిషేకాలను గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ, మారెమ్మ దేవాలయంలో నిర్వహించి, దేవి పారాయణం భక్తిశ్రద్దలతో చదివి వినిపించారు. నవరాత్రుల సందర్భంగా దేవతామూర్తులకు రోజుకో అలంకరణతో భక్తులకు దర్శనం కల్పిస్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి రూపంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు



ఉరవకొండ, మేజర్ న్యూస్: పెన్నోహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దిగువన వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయంలో విజయదశమి దేవీ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆశ్వీయుజ శుద్ధ షష్టి ఆదివారం ఉద్భవలక్ష్మి అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే అమ్మవారిని మహాలక్ష్మి అలంకరణలో కొలువు దీర్చారు. అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం మహాలక్ష్మి రూపంలో ఉన్న ఉద్భవలక్ష్మి అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపి, తదుపరి భక్తులకు అమ్మవారి దివ్యదర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉద్భవలక్ష్మి అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి తిరుమలరెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్వీయుజ శుద్ధ షష్టి ఆదివారం వేకువ జామునే అర్చకులు సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు సూర్యనారాయణ స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదిత్యుని దర్శనార్థం భక్తులు ఉమ్మడి జిల్లా అనంతపురం నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. బూదగవి అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్య దేవాలయంలో ఆదిత్యుని ఆదివారం రోజు సూర్యోదయానికి ముందు దర్శించుకుని, స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి, విశేష పూజలు ఆచరిస్తే, ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ప్రతి ఆదివారం బూదగవి సూర్య దేవాలయానికి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆదిత్యునిని దర్శించుకుంటారు. అక్కడే కొలువైన మహా శివున్ని భక్తులు దర్శించుకుని రుద్రాభిషేకం నిర్వహించి పరమేశ్వరుని ఆశీర్వాదం తీసుకోవడం ఇక్కడి ఆనవాయితీ.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు ధర్మతేజ



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పాలబండ్ల లోకేష్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో టీడీపీ నాయకులు బ్రహ్మసముద్రం, శెట్టూరు, కంబదూరు మండల నాయకులతో కలసి టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలంలో సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు మూడు గ్రామాల రైతులకు ఆదివారం సెలవు దినం అయినా కూడా రైతులు కళ్ళల్లో సంతోషం చూడాలని కూటమి ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం రైతులకు యూరియాను సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత, మల్లి, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఓబులేసు, అగ్రికల్చర్ ఏవో గోపాల్, వెంకట రమణ, నాయకులు నల్లమల్ల శ్రీరాములు, తిప్పేస్వామి, నరసింహులు, పాపంపల్లి తిప్పేస్వామి, నాగరాజు, ధనంజి, నాగరాజు, ప్రకాష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 22 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

### రూ.91,150 నగదు స్వాధీనం



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మరియు పట్టణ పరిధిలో ఆదివారం పేకాట ఆడుతున్న 22 మందిని అరెస్ట్ చేసి, వారి నుండి రూ.91,150 లు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. మల్లాపురం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి డ్రోన్ కెమెరాతో పరిశీలించి, 14 మంది పేకాట రాయుళ్లను పట్టుకుని వారి నుండి రూ.87,150 లు 5 ద్విచక్రవాహనాలు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే సాయంకాలం పట్టణంలోని వట్లకుంట సమీప కొండలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి, రూ.4 వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే ప్రజలు కూడా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## రూ. కోటితో ధనలక్ష్మీ అలంకరణలో శ్రీ కన్యకాపరమేశ్వరీ



రాయదుర్గం, మేజర్ న్యూస్: నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు రాయదుర్గం పట్టణంలోని కోటలో వెలిసిన శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవిని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాయి రాజశేఖర్, యువజన సంఘం అధ్యక్షులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వేంకటాచల శర్మ కోటి రూపాయలతో ధనలక్ష్మీ రూపంలో అలంకరించారు. నేసేపేటలోని శ్రీ చౌడేశ్వరీ దేవి మహాచండి గాజులమ్మగా దర్శనమివ్వగా, హటకేశ్వర స్వామి దేవాలయంలోని అమ్మవారు శ్రీ పార్వతీదేవి గా దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఆయా ఆలయ అర్చకులు అమ్మవారి ఆలయంలో ఉదయం 5 గంటలకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన గావించి, వివిధ రకాల పూలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. నవరాత్రుల సందర్భంగా మహిళలు సాయంత్రం వేళ అమ్మవారి ఆలయాలకు వెళ్లి వివిధ అలంకరణల్లో కొలువు దీరిన కన్యకాపరమేశ్వరీ, చౌడేశ్వరీదేవి, బన్ని మహంకాళి, హటకేశ్వరాలయంలోని పార్వతీ దేవిని దర్శించుకున్నారు.



# ఉలకరు.. పలకరు...

▸▸ మొదటి పేజీ తరువాయి


సూర్య
22 Sep 2025 - Page 8
ప్యాచ్ వర్క్ లోనూ బొక్కేశారు...

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. కేంద్ర మంత్రులు.. కూటమి పార్టీల పెద్దలు అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో అనంతపురం జిల్లా కేంద్రం వేదికగా ఈనెల 10వ తేదీన సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలోనే అనంతపురం నగరానికి రాష్ట్రవ్యాప్తంగా లక్షలా ది మంది తరలివచ్చే అవకాశం ఉండడంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ. 24 లక్షలతో అంతర్గత రహదారులకు ప్యాచ్ వర్క్ లు చేపట్టారు. అయితే.. ఆ విధంగా అంతర్గత రహదారులకు మరమ్మత్తులు చేసిన రోడ్ల పనులు పూర్తిచేసి పట్టుమని పది రోజులు కూడా కాకముందే మరీ గుంతల మయంగా.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ నిర్వహించిన శ్రీనగర్ కాలనీలో కంకర తేలుతూ దర్శనమిస్తున్నాయి. నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యంపై నేటి దినపత్రిక సూర్య ఈనెల 22వ తేదీన 'ప్యాచ్ వర్క్ లోను బొకేశారు..' శీర్షికన కథనం ప్రచురించింది. దీనిపై స్పందించి వివరణ లేదా రిజెండర్ ఇవ్వాల్సిన కమిషనర్ వారం రోజులు గడిచిన ఉలుకు పలుకు లేదు. కలిసేందుకు ప్రయత్నించిన సందర్భంలో నగరపాలక సంస్థ ఎస్ఈ ని కలవాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆ తర్వాత మరోసారి కలవడానికి ప్రయత్నించినా.. ఫోన్ ద్వారా సంప్రదించినా.. ఆయన స్పందించలేదు.

## క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న విద్యార్థిని అనూజ్ఞ

### నేనున్నానంటూ నిరుపేద విద్యార్థినీకి అండగా నిలిచిన ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

### విద్యార్థి కుటుంబ సభ్యులకు రూ.50,000లు ఆర్థిక సాయం అందించిన మాస్టారు బద్దే నాయక్

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధితో ఓ విద్యార్థినీ ప్రాణంతో పోరాడుతున్న విద్యార్థికి అండగా నిలిచారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ పట్టణంలోని గరీబ్ నగర్ లో నివసిస్తున్న ప్రవీన్ కుమార్ ప్రైవేట్ బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్నారు. వీరిది నిరుపేద కుటుంబం ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మొదటి కుమార్తె అనూజ్ఞ 3వ తరగతి చదువుతోంది. అనూజ్ఞ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ, ప్రస్తుతం బెంగళూరులో కిద్వై క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. తండ్రి నవీన్ కుమార్ కుటుంబానికి ఆపరేషన్ చేయించే స్థోమత లేదని తమకు చేతనైంత వరకు సహాయం అందించాలని గరీబ్ నగర్ వాసులతో కలిసి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా ట్రస్ట్ సభ్యులు స్పందించి రూ.50,000లు చందాలు పోగుచేసుకొని ప్రవీన్ కుమార్ కుటుంబానికి అందించారు. అనూజ్ఞ తొందరగా కోలుకొని మన మధ్య వచ్చి మరల బడికి వెళ్ళాలని బద్దే నాయక్ ఆకాక్షించారు.





సహాయం చేసిన బద్దే నాయక్ ట్రస్ట్ సభ్యులకు గరీబ్ నగర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి అబ్దుల్ వాహబ్, సభ్యులు సాయినాథ్, ఉపాధ్యాయులు లక్ష్మన్న, రామాంజినేయులు, వెంకటేష్, మహేష్, గరీబ్ నగర్ కాలనీ వాసులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.





## నైతిక విలువలను పెంపొందించుకోవాలి..

### మౌలానా సయ్యద్ ఇబ్రహీం ఖలీల్ సాహెబ్

### మదరస కళాశాల వేడుకల్లో ఉద్ఘాటన

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరు నైతిక విలువలను పెంపొందించుకోవాలని అలాగే హజరత్ మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కేరళ కు చెందిన మౌలానా సయ్యద్ ఇబ్రహీం ఖలీల్ సాహెబ్ ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం ఎస్కేయూ వద్దనున్న యాసీన్ కళాశాలలోని అదనపు మదరస కళాశాల భవనంలో నూతన గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళకు చెందిన " మాదిన్ అకాడమీ" ప్రతినిధి సయ్యద్ ఇబ్రహీం ఖలీల్ సాహెబ్, ప్రత్యేక ఆహ్వానితులుగా హైదరాబాద్ కు చెందిన ఖురాన్ అకాడమీ ప్రతినిధి మౌలానా రిజ్వాన్ పాషా, షౌకత్ నయీమ్ , కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విద్యా వివరణ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్య వల్లనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యాభ్యాసం వల్లనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని వక్తలు స్పష్టం చేశారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని, శాంతి స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రవక్త బోధనలు అనుసరిస్తూ తమ జీవితాలలో వెలుగు నింపుకోవాలని పేర్కొన్నారు. సర్వ మానవులకి హజరత్ మహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శమని మార్గదర్శకుడైన ప్రవక్త బోధనలను పవిత్ర ఖురాన్ ఆదేశాలను పాటించాలని హితవు పలికారు. సమాజ అభివృద్ధికి మానవతావిలువల పరిరక్షణకు కృషి చేయాలని తమ పిల్లలను కాలానికి అనుగుణంగా గుణాత్మకమైన విద్యను అందించాలని వారిని సన్మార్గంలో నడిపించాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి తొలిసారి ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసిన ముస్లిం మత పెద్దలకు అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం మర్యాదపూర్వకంగా వారిని కలిసి ఆత్మీయ సత్కారం చేశారు. విద్యాభివృద్ధికి మౌలానాలు చేస్తున్న కృషి ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ సమాజంలో నిరక్షరాస్యత తక్కువగా ఉంటుందని గ్రహించి దేశవ్యాప్తంగా విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న మౌలానా ఇబ్రహీం ఖలీల్ సేవలు ఎంతో ఆదర్శనీయం స్ఫూర్తిదాయకమని తెలిపారు. కన్నుల పండువుగా జరిగిన ఈ వేడుకల్లో జిల్లా నుంచి కాక అనేక ప్రాంతాల నుండి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరిగా విశ్వశాంతి కొరకు ప్రత్యేక దువా దైవ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డెవలప్మెంట్ ఫోరం నాయకులు షేక్షావలి, అబ్దుల్ రసూల్, అన్వర్, జిలాన్, షాకీర్, బాషా తదితరులు పాల్గొన్నారు.




# ఛారిటబుల్ పేరుతో పైసలు దోచుడే దోచుడు..

## నిబంధనలు గాలికి.. కాసులు జేబులోకి

- అధికారులు సీటు వదలరు..
- నిర్వాహకులు దోచుకోవడం మానరు
- బ్లడ్ సెంటర్ పేరుతో గుంతకల్లులో ఘరానా మోసం
- ప్రభుత్వ ఆసుపత్రికి ఇవ్వాల్సిన రక్త బ్యాగులను ఇవ్వకుండా మాయం
- ప్రశ్నించినందుకు కొన్ని రక్త బ్యాగులను ఇచ్చి చేతులు దులిపేసిన నిర్వాహకులు
- ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం
- అన్ని తెలిసిన మౌనం వహిస్తున్న అధికారులు
- రక్త దాతలు ఇచ్చిన రక్తం ఎక్కడికెళ్తుందో..

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**

ఎంతోమంది మహానుభావులు తమ రక్తాన్ని దానం చేసి ఎంతోమందికి ప్రాణాన్ని పోస్తున్నారు. రక్తాన్ని దానం చేస్తే ప్రాణదాతలు అవుతామని మనసులో పెట్టుకొని ఎంతోమంది ఎన్నోసార్లు రక్తాన్ని దానం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే రక్తదాతలు ఇస్తున్న రక్తం.. అవసరమైన రోగులకు సక్రమంగా అందుతుందా లేక ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతుందా అన్నది ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. రక్త సెంటర్లకు పాటించాల్సిన కనీస నియమ నిబంధనలు పాటించకుండా దోచుకోవడమే పనిగా పెట్టుకొని విచ్చలవిడిగా రక్త సెంటర్లను నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే...


### నిబంధనలు పాటించము మేమింతే..

గుంతకల్లు పట్టణంలోనే కసాపురం రోడ్డులో మార్కెట్ సమీపంలో గోపి ఛారిటబుల్ బ్లడ్ సెంటర్ ఉంది. అయితే దానికి సంబంధించిన యజమాని ఇక్కడ ఉండకుండా ఇతర రాష్ట్రాలలో ఉంటూ దీనిని కొనసాగిస్తున్నాడని, సంబంధిత అధికారుల నుంచి రక్త శిబిరానికి ఒక చోటుకి మాత్రమే అనుమతి తీసుకొని అనేక చోట్ల నిర్వహిస్తున్నారని, రక్త శిబిరం ముగిసిన కొన్ని రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి 30% రక్త బ్యాగులను ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రక్త శిబిరాల వద్ద సంబంధించిన వైద్యాధికారులు ఉండకుండా కేవలం సిబ్బంది మాత్రమే ఉంటూ రక్తాన్ని స్వీకరిస్తున్నారని, బ్లడ్ సెంటర్లో అసలు నియమ నిబంధనలు పాటించడం లేదని కొన్ని రోజుల కిందట సూర్య దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం ప్రచురించక ముందు సమాచారం కోసం యజమానికి ఫోన్ చేయడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తమ సిబ్బందిని వెంటనే పంపించి 68 బ్యాగులు ఇవ్వాల్సి ఉండగా కేవలం 40 బ్యాగులను మాత్రమే ఇచ్చి మిగతా 28 బ్యాగులు ఇవ్వకుండా మిగిలినవి మళ్లీ ఇస్తామని అధికారులకు మాయమాటలు చెప్పి వచ్చేశారు. దీనిని బట్టి ప్రశ్నిస్తే కొన్ని నిబంధనలు పాటిస్తాం లేకుంటే వదిలేస్తాం అన్న చందంగా మారిందని చెప్ప వచ్చు. రక్త శిబిరాన్ని నిర్వహించి నప్పుడు మొత్తం ఎన్ని బ్యాగులు వచ్చాయి, శిబిరంలో వైద్యాధికా రులు ఉన్నప్పుడు తీసినటువంటి ఫోటోలు కూడా కావాలని అడగగా మేము ఫోటోలు తీయలేదని, రక్త బ్యాగులకు సంబంధించి మా దగ్గర ఎటువంటి రిజిస్టర్ చేసుకోలేదని సమాచారం మేము ఇవ్వమని మీకు ఏదైనా పూర్తి సమాచారం కావాలంటే సంబంధిత డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా కనుక్కోవాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. గుంతకల్లులో ఎంతోమంది నుంచి రక్తాన్ని సేకరించి ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు అనేకంగా ఆరోపణలు వస్తున్నాయి. అయితే బ్లడ్ సెంటర్ నిర్వాహకులు ఎటువంటి తప్పులు చెయ్యకపోతే అన్ని నిబంధనలు పాటిస్తుంటే సమాచారం ఇవ్వకుండా ఎందుకు చేతులు ఎత్తేస్తున్నారని ప్రజల నుంచి అనేక విమర్శలు వస్తున్నాయి.

### నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**కేశవరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్**

బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రభుత్వాసుపత్రికి ఇవ్వాల్సిన రక్త బ్యాగులను శిబిరం నిర్వహించిన కొద్ది రోజుల్లోనే ఇవ్వాలి. రక్త శిబిరాల వద్ద తప్పకుండా వైద్యాధికారులు ఉండాలి. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు.


రక్త శిబిరాల ద్వారా ఎంతో రక్తాన్ని తీసుకొనే.. పైసలు నింపుకొనే
అధికారుల అనుమతులు నిల్.. దోచుకోవడం ఫుల్
అధికారుల కళ్ళు కప్పి ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు ఇవ్వాల్సిన రక్తాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యం
ఎక్కువగా దొరికే రక్తం ప్రభుత్వ ఆసుపత్రికి... అరుదుగా దొరికేది బ్లడ్ సెంటర్ కు
నిబంధనలకు విరుద్ధంగా వైద్యాధికారులు లేకుండానే రక్త శిబిరాలు ఏర్పాటు
అనుమతులు కొన్ని రక్త శిబిరాలు నిర్వహించడం అనేకం
గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్లో జరుగుతున్న దోపిడీ
రక్తాన్ని దోచేసి..
కాసులతో జేబులు నింపేసి
గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్
నిత్యం వివిధ రూపాలలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. సరైన సమయానికి రక్తం అందక ఎంతో మంది చనిపోతున్నారు. అలాంటివారికి వెంటనే రక్తాన్ని అందించి ప్రాణాలు పోయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రైవేట్ బ్లడ్ సెంటర్లకు అనుమతి ఇచ్చింది.
రక్తాన్ని దోచేసి... కాసులతో జేబులు నింపేసి
▸▸ మొదటి పేజీ తరువాయి
PI CHARITABLE BLOOD CENTRE

# తప్పిపోయిన బాలుడిని గంటలో తల్లిదండ్రులకి అప్పచెప్పిన సీఐ



అనంతపురం క్రైమ్ మెజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో చిన్నారి బాలుడు ఆదివారం మధ్యాహ్నం ప్రాంతంలో ఇంటి నుండి తప్పిపోయాడు. స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించడంతో వన్టౌన్ సీఐ, వెంకటేశ్వ ర్లు బ్లూ కోర్ట్ సిబ్బందిని స్థానికంగా ఉన్న పోలీసులను అలర్ట్ చేసి తప్పిపోయిన బాలుడిని గంటలోపే తల్లిదండ్రులకు అప్పచెప్పారు ,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు .తమ బాలుడిని, గంటలోపే వెతికి పెట్టడంపై ఆనందం వ్యక్తం చేశారు వన్టౌన్ సిఐకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# హిందూపురంలో వైభవంగా ఛండీయాగం



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలో శరన్నవరాత్రుల భాగంగా అనేక చోట్ల దుర్గమ్మ వారి విగ్రహాలను ప్రతిష్ట చేశారు. అందులో భాగంగా హిందూపురం వీడి రోడ్డు నందు జగదాంబ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి శరన్నవ రాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు అమ్మవారి ముందు చండీ యాగాన్ని శాస్త్రోత్తంగా వేదమంత్రాలు తో అనేక రకమైన మంగళ ద్రవ్యాలతో హెూమం నిర్వహించారు. తొలత కలశ పూజ అనంతరం హెూమం నిర్వహించారు. పూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు ,అన్నదానం గావించారు. అనంతరం బాలికల పాదాలను కడిగి అమ్మవారు గా భావించి కుమారి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, డిఎస్పి మహేష్, సిఐలు ఆంజనేయులు, కరీం, టిడిపి నాయకులు అమర్నాథ్ ,బాలసుబ్రమణ్యం, బీజేపీ నాయకులు ఆదర్శ్, పార్థసారథి, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, దేవాంగం శంకరప్ప, మండప నిర్వహకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు లేపాక్షి ఆలయంలో విశేష పూజలు

## - భక్తాదులందరూ పాల్గొనాలి: ఆలయ చైర్మన్ రమానందన్



లేపాక్షి మేజర్ న్యూస్ : ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంలో సోమవారం విశేష పూజలు ఉంటాయని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమనందన్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవికి సరస్వతీ పూజ, పారాయణం , అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు, గత ఏడు రోజులుగా దుర్గాదేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నామన్నారు, ఆలయానికి హాజరైన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు, ప్రతిరోజు అన్నదానం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు, 8 వ రోజు సోమవారం మూలా నక్షత్రం కావున దుర్గాదేవికి ప్రత్యేకంగా అలంకరించి సరస్వతీ పూజ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు , ప్రతి ఒక్కరూ ఈ విశేష పూజలో పాల్గొనాలని చైర్మన్ పేర్కొనడం జరిగింది. ఆదివారం దాదాపుగా 8000 మంది దుర్గాదేవిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది.

# ప్రమాణ స్వీకారానికి జనసేన నాయకులను ఆహ్వానించిన పూల శివ ప్రసాద్



కొత్తచెరువు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో జనసేన తరపున పుట్టపర్తి నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పూల శివప్రసాద్ ఎన్నికైన విషయం విదితమే. తన ప్రమాణస్వీకారానికి రావాల్సిందిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఆహ్వానించారు. అదేవిధంగా తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు కి జనసేన తరపున ఆహ్వానించారు. అక్టోబర్ 7వ తేదీ 10 గంటలకు పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ప్రమాణ స్వీకారం జరుగునుందని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని పూరసేవ ప్రసాద్ కోరారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పూల శివ ప్రసాద్ తన ప్రమాణ స్వీకారోత్సవానికి కూటమి నాయకులు తరలి రావాలని అందరిని కోరారు.

# డిజిటల్ బుక్ ఆవిష్కరణ

## - హాజరైన ఇన్చార్జ్ ఈరలక్కప్ప, నాయకులు



మడకశిర,మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఆదివారం నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఈరలక్కప్ప మాట్లాడుతూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వైస్సార్సీపీ పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలపై,కూటమి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసులను, అన్యాయాలను డిజిటల్ బుక్ ద్వారా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఒక్కలిగా రాష్ట్ర విభాగం అధ్యక్షులు రంగే గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల కన్వీనర్లు, టౌన్ కన్వీనర్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్లు, టౌన్ కమిటీ మెంబర్లు, మాజీ డీలర్లు,మహిళా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురంలో ముగిసిన 5వ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు

## - ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి - డిఎస్పి మహేష్



హిందూపురం మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు గూడ చాలా అవసరమని మీ కంటూ ఒక గోల్ పెట్టుకొని ముందుకు వెళ్లాలని అప్పుడే తల్లిదండ్రులతో పాటు పుట్టిన ఊరికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు హిందూపురం డి.ఎస్.పి మహేష్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ 5వ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కుస్తీ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం డి.ఎస్.పి మహేష్, రూరల్ అప్గ్రేడ్ సీఐ ఆంజనేయులు, టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం, పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన యువతీ యువకులకు డిఎస్పి మహేష్, సిఐ ఆంజనేయులు గోల్డ్ మెడల్, ట్రోఫీలను అందజేశారు. మరి కొంతమందికి ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమన్నారు. కుస్తీ పోటీలు శారీరక, మానసిక బలాన్ని పెంపొందించడానికి, క్రమశిక్షణను అలవరచడానికి, శరీర నియంత్రణను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. ఈ క్రీడలో పాల్గొనడం ద్వారా క్రీడాకారులు భయాలను అధిగమించి, లక్ష్యాలను సాధించగలరు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల చదువుల కోసం పరితపిస్తుంటారు. తల్లిదండ్రుల కన్న కలలను మీరు నిజం చేయాలి. క్రమశిక్షణతో కూడిన క్రీడలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు హిందూపురంలో నిర్వహించడం చాలా సంతోషం. ఇక్కడ గెలుపొందిన విద్యార్థుల జాతీయస్థాయిలో కూడా విజయాన్ని సాధించాలని కోరారు. రెండు రోజులు పాటు జరిగిన ఈ కుస్తీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 106 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 60 మ్యాచ్లు జరగగా ఇందులో 36 మంది విజేతలుగా నిలబడ్డారు. వీరు త్వరలో అయోధ్యలో జరిగే జాతీయస్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, సాయి సుమతి, సాయి లత, సురేందర్ రెడ్డి,పూలుకుంట సర్పంచ్ మంజునాథ్, సుమో సిన, శివ కుమార్, మహేష్, చరణ్, పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీల కార్యక్రమాలు ప్రతి ప్రాంతంలో ఉండాలి.. ఎమ్మెల్యే

## - రామగిరిలో ఈశ్వరీయ విద్యాలయం ప్రారంభం సందర్భంగా శుభాకాంక్షలు



రామగిరి **మేజర్ న్యూస్ :** సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బ్రహ్మకుమారీల కార్యక్రమాలు.. అన్ని ప్రాంతాల్లో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. రామగిరి మండలకేంద్రంలో ఆదివారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాలయానికి ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. రాజయోగిని బ్రహ్మకుమారి సుగంధ సిస్టర్, కమల సిస్టర్, హేమలత సిస్టర్ లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆలయాన్ని పరిశీలించి.. అక్కడ నిర్వహించే కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ధ్యానం, ఆధ్యాత్మిక బోధనలు, సామాజిక కార్యక్ర మాలు, సేవా కార్యక్రమాలు, ఆహార నియమాలు, బ్రహ్మచర్యం, ఆత్మశుద్ధి వంటి కార్యక్రమాలు సమాజంలో ఉన్నత జీవనానికి దోహదపడుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఎంతో మందిని బ్రహ్మకుమారీల కార్యక్రమాలు ఆకర్షిస్తున్నాయ న్నారు. రాజయోగ ధ్యానం ద్వారా వ్యక్తిగత వికాసం, సామాజిక శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో ఉండాలని ఆకాంక్షించారు..

# పరమ పధనాథుని అలంకరణలో శ్రీవారు



కదిరి, మేజర్ న్యూస్ :ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారు పరమ పధనాథని అలంకరణ లో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ గావించి పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శిం చుకుని పునీతుల య్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# వారాహి దేవిగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు



కదిరి,మేజర్ న్యూస్ : పట్టణంలోని వాసవి మాత ఆలయంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా ఆదివారం వారాహి దేవిగా భక్తు లకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని వారాహి దేవి అలంకరణ గావించి, పూజలు అభిషేకాలు అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. వారాలిచ్చే దేవి.. వారాహి దేవి అంటూ భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# మాల మహానాడు అనంతపురం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మాల మహానాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు దళితరత్న ఎస్కే ఓబులేసు విరమణ సన్మాన సభ, జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నగరంలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. అంతకుముందు నగరంలోని జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి కురుము కళాకారులు, మాలలు కళా ప్రదర్శనగా సప్తగిరి సర్కిల్, సంగమేశ్వర సర్కిల్ మీదుగా ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ వరకు చేరుకున్నారు. అనంతరం జరిగిన సభలో మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మాలల కులస్తుల సమస్యల పరిష్కారం కోసం దళిత రత్న ఓబులేసు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా సుగమంచి శ్రీనివాసులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఓబులేషు, గౌరవ సలహాదారులు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఇండ్ల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చియ్యేడు రాము, కార్యదర్శిగా నీలూరి సురేష్ బాబు, కోశాధికారిగా జి సోమశేఖర్, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులుగా కర్నాటి విజయ్ కుమార్ లను ఎన్నుకున్నారు. నగర కమిటీ అధ్యక్షులుగా ఏం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బి సురేంద్ర, ఉపాధ్యక్షులుగా వల్లూరి బాబు, కార్యదర్శిగా సలవాడి జయరాం, కోశాధికారిగా అనిల్ కుమార్, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలిగా సాకే శ్రీదేవి, ప్రధాన కార్యదర్శిగా ఉరుముల సుమలత, ఉపాధ్యక్షురాలుగా మన్నల అనిత, కోశాధికారిగా సలవాది జ్యోతి, కార్యదర్శిగా రామ లక్ష్మమ్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో మాలలకు ఎలాంటి సమస్య వచ్చిన వారికి అండగా మాల మహానాడు పోరాడుతుందని తెలియజేశారు.



## రాజ్ కన్వెన్షన్ హాల్ మీద అహస్కార ఎనర్జీ సోలార్ సిస్టం ఏర్పాటు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల లోని రాజ్ కన్వెన్షన్ హాల్ పై అహస్కార ఎనర్జీ సోలార్ సిస్టం వారు 30 కె డబ్ల్యు ఎస్ సోలార్ సిస్టం అమర్చ దం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎలక్ట్రికల్ డి ఇ.శివరాం ప్రతాప్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వ్యాపార సముదా యాలపై సోలార్ వేసు కోవడం ద్వారా లక్షలో వచ్చే బిల్ 90 శాతం తగ్గిపోతుందన్నారు. గోరంట్ల, జిల్లా ప్రజలు పీఎం సూర్య ఘర్ ద్వారా ఇంటి పై సోలార్ వేసుకుంటే 78000 సబ్సిడీ వస్తుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో వెండర్స్ ఎల్ఎస్ అల్లాబకాశ్, అయాజ్ పాల్గొన్నారు.

## ముస్లిం శ్మశాన వాటికలో కంప చెట్లు తొలగింపు

### సమాజిక సేవలో మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్



గోరంట్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువనాయకుడు ఉమర్ ఖాన్ సహకారంతో పట్టణంలోని జామియా మసీదు వద్ద ఉన్న ముస్లిం స్మశాన వాటిక కంప చెట్లు పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. పట్టణానికి చెందిన పలువురు మైనార్టీలు స్మశానవటిక పూర్తి గా కంప చెట్లతోను, పిచ్చి మొక్కలతో అడవిని తలపించేలా తయారయింది. ఊరి నడిబొడ్డున ఉండటంతో ఆ ముళ్ళపదలలో నుండి విషపురుగులు ఇళ్ల వద్దకు వస్తునయని భయంతో ఉన్నామని అలాగే పక్కనే ఉర్దూ పాఠశాల ఉండడంతో అక్కడ చదివే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతా ఉందని ఆయన దృష్టికి తీసుకొని రాగ సమాజిక సేవలో ముందుండే సేవకుడు మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ వెంటనే స్పందించి సొంత నిధులతో జెసిబి సహాయంతో స్మశాన ఉన్న కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతం లో వుండే ప్రజలు మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ సమాజ సేవకుడు ఉమర్ ఖాన్ కు శాలువా పూలమాలతో సత్కరించే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ముత్తు వల్లి ఫక్రోద్దీన్ తో పాటు మజీద్ కమిటీ మెంబర్లు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహాచండీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి



చెన్నెకొత్తపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని మేదాపురం గ్రామంలో చౌడేశ్వరి దేవి ఆలయంలోని చౌడమ్మ దేవత ఆదివారం మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ముందుగా అమ్మవారికి జలాభిషేకం గావించారు.దసరా బ్రహ్మోత్సవాలు సందర్భంగా తొమ్మిది రోజులపాటు చౌడేశ్వరి దేవికి రోజు కొక్క చీర కట్టి ఆభరణాలతో రకరకాల పుష్ప మాలలతో ప్రత్యేకంగా అలంకరన చేశారు. రోజు కొక్క రూపంలో ఆదివారం అమ్మవారు మహా చండీ దేవి రూపంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామంలోని దేవాంగ కులస్తులు గ్రామ ప్రజలు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనము అనంతరము భక్తులకు ఆలయ పూజారి బండారు చంద్రశేఖర్ పండ్లు, పుష్పాలు, తీర్థప్రసాదాలతో పాటు అమ్మవారి నైవేద్యాన్ని అందజేశారు. ప్రతిరోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆలయంలో భక్తులచే భజనలు కీర్తనలు భక్తి పాటలు పాడుతూ కార్యక్రమాలు నిర్వహించారు.

## రోడ్డు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ గ్రామ పంచాయతీ పరిధి లోని అరవాండ్లపల్లి తండాలో రహదారి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు వినతి మేరకు స్పందించారు. రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందని సర్పంచ్ రామావత్ భారతి చాంప్ల నాయక్ తెలిపారు.రహదారి సమస్య పరిష్కారానికి జెసిబి యంత్రం ద్వారా ఆదివారం మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. అడిగిన వెంటనే రహదారి సమస్య ను పరిష్కరించిన సర్పంచ్, అధికారుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి అలంకరణలో వాసవి మాత



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం ఏడవ రోజున స్థానిక వాసవి కన్యకా పరమే శ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి అమ్మవారు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దివ్యాలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సందర్భంగా ఆలయ అర్చకులు పూలతో అమ్మవారిని విశేషా లంకరణ గావించారు. మహిళా భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకోవడం జరిగింది.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

### – శ్రీ గీత భక్తమండలి సభ్యులు దేవత వెంకట నాగరాజు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతి సంప్రదాయాల ను ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే చక్కటి మనశ్శాంతి లభిస్తుందని శ్రీ గీతా భక్తమండలి సభ్యుడు దేవతా వెంకట నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కళాజ్యోతిలో కళాజ్యోతి వారి సౌజన్యంతో శ్రీ వాల్మీకి రామాయణం క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాజ్యోతి గౌరవ సలహాదారుడు సింగనమల రామకృష్ణ, పిన్ను రామకృష్ణ ప్రసాద్, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ క్విజ్ పోటీలకు న్యాయమూర్తులుగా దేవతా కృష్ణమూర్తి దేవత వెంకట నాగరాజు వ్యవహరించారు. ఈ కూచి పోటీలకు 80మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వాల్మీకి రామాయణం క్విజ్ పోటీలలో 9 ప్రశ్నలకు సమాధానాలు ఎవ్వరూ చెప్పలేకపోయారు. తదుపరి 8 ప్రశ్నలు ఏడు ప్రశ్నలు ఆరు ప్రశ్నలు ఐదు ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం జరిగింది. ప్రతి ప్రశ్నకు ఒక నిమిషం సమాధానముకు సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాల్గొన్న 80 మందికి బహుమతులను ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో కే. సాయి వాసవి, మధుర మీనాక్షి, షేక్ యాక్సిన, హేమంత్, ఖ్యాతి శ్రీవాణి లకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నక్కల వెంకటేశులు, రంగస్వామి, పోష నాగరాజు, బద్దెల రమణ, సోమశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థను ప్రజలకు మరింత సేవలు అందించేలా అందరూ సహకరించాలి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని మానవతా సంస్థ ద్వారా ప్రజలకు మరింత సేవలు అందించేలా అందరూ తమ సహాయ సహకారాలు అందించి నప్పుడే మానవతా విలువలు పెరుగుతా యని సంస్థ అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కార్యదర్శి సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి సల్లా చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని త్రిలింగేశ్వర ఆలయం పేట బసవన్నకట్ట వీధి నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా కుటుంబ సభ్యులు అధికంగా పాల్గొనడం విశేషం. తదుపరి పట్టణములో మానవతా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు వివరించారు. తదుపరి రిటైర్డ్ ఉపాధ్యాయులు శేఖర్ను సంస్థ తరఫున ఘనంగా సన్మానించారు. మానవతా సంస్థలు మరింత విస్తృత పరిచేందుకు అందరూ కృషి చేస్తూ తమ సహాయ సహకారాలను అందించాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో జింక చిన్నప్ప, గాజుల సోమేశ్వర్ రెడ్డి, మనోహర్ గుప్తా, రవికుమార్, పళ్లెం జనార్ధన్, సభ్యులు జనార్ధన్, నాగేష్, ఉపాధ్యాయులు, ఇంకనూ 50మంది వరకు ప్రజలు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కూతురు జాయ్న శ్రీ చరణ్ జన్మదిన వేడుకలు

### – రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి హాజరైన హలకూరు కాంతారాజు

మడకశిర, మేజర్ న్యూస్: వైస్సార్సీపీ మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కూతురి జాయ్ న శ్రీ చరణ్ జన్మదిన వేడుకలను కర్ణాటక రాష్ట్రము బెంగళూరు నగరంలో ని హొసరే ఘట్ట జనసేవ ట్రస్ట్ వృద్ధాశ్రమం లో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి హల్కూరు కాంతరాజు హాజరై జాయాన్ చరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాటక జన సేవా ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కేకు ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.



## ఘనంగా గుర్రం జాషువా భగత్ సింగ్ జయంతి వేడుకలు

### – మడకశిర యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు




మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ని నాల్గవ వార్డులోని మండల ప్రాథమిక పాఠశాల వద్ద యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలింగప్ప,.జోగప్ప ఆధ్వర్యంలో ఆదివారం గుర్రం జాషువా భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుతగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ, జాషువా అణగారిన వర్గాలలో పుట్టి ఎన్నో అవమానాలను ఎదుర్కొని "గబ్బిలం" వంటి ఖండకావ్యం ద్వారా దళితుల హృదయ ఆవేదనను అద్భుతంగా ఆవిష్కరించడమే కాకుండా తనదైన శైలిలో ఫిరదౌసి, కాందిశీకుడు, ముంతాజ్ మహల్ వంటి కావ్యాల ద్వారా సమాజంలోని సామాజిక రుగ్మతలైన కుల వివక్షత, మతతత్వం, మహిళల హక్కుల అణివివేత, కార్మిక కర్షక వర్గ దోపిడీ వంటి దాష్టికాలపై తుది శ్వాస వరకు కలం చే దాడి చేసిన గొప్ప సమత, మానవతావాదిగా వారు పేర్కొన్నారు . కవి కోకిల, కవి విశారద, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత గుర్రం జాషువా. అలాగే భగత్ సింగ్ నర నరాల్లో దేశభక్తిని ,అణువణువునా స్వాతంత్రం సాధించాలని తపన, పట్టు విడవని పోరాట పటిమ, పోరాటం అంటే ఇలాగే చేయాలని భారతీయులలో స్ఫూర్తి నింపిన గొప్ప దేశ భక్తుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల అధ్యక్షుడు టీ. మూర్తి గిరియప్ప, కదురన్న, దేవరాజు ఈశ్వర్, రామాంజప్ప, సూర్య ప్రకాష్, నంజప్ప పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా గంగమ్మ దేవస్థానంలో చండీయాగం

### – గంగమ్మ దేవికి ప్రత్యేక పూజలు



మడకశిర, రూరల్ న్యూస్ : మండల పరిధిలోని చందకచెర్ల గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ గంగమ్మ దేవి దేవస్థానంలో దేవి రాత్రులను పురస్క రించుకుని 7వ రోజు ఆదివారం నుండి మూడు రోజులపాటు చండీయాగం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ రాధమ్మ ఆంజనేయులు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ రాధమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో వేద పండితులు చండీయాగం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా అష్టైశ్వర్యం, ఆరోగ్యం, పేరు ప్రతిష్టలు చేకూరుతాయని భ క్తాదుల ప్రగాఢ నమ్మకం.

## కొత్త బావి గంగమ్మ.. మహాచండిగా భక్తులకు దర్శనం



నల్లమాడ, మేజర్ న్యూస్ :దసరా దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నల్లమాడ లో కొత్త బావి గంగమ్మ అమ్మవారు ఏడవ రోజు మహా చండీ అవతారంలో భక్తులకు ఆదివారం దర్శన మిచ్చారు. చిల్లగూర్లపల్లికి గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చిల్లగూర్ల పల్లి గ్రామానికి చెందిన బొడ్డు గంగ రత్నమ్మ, శివశంకర్ కుటుంబ సభ్యులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పొరకల నాగరాజు పూజలు నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపా కటాక్షములు ఎల్లవే ళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

## గజలక్ష్మిగా.. మల్లాలమ్మ దేవి



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి వద్దనున్న శ్రీ మల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం మల్లాలమ్మ దేవి గజలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని గజలక్ష్మి గా కొలువు దిర్చి పూజలు నిర్వహించారు. ఆపై భక్తులకు దర్శనం కల్పించారు. దర్శనార్థం పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.

## దసరా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : దసరా సెలవుల సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు దసరా ప్రీమియర్ లీగ్ పోటీలు ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ప్రారంభం అయ్యాయి. ఉదయం జరిగిన అండర్ 14 విభాగం పోటీలలో కదిరి జూనియర్ లయన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 185 పరుగులు చెశారు. మొదటి ఆరు వికెట్లు తక్కువ స్కోర్ కే పడిపోయిన విక్రమ్ వీరోచిత ( 92 ) ఆట అఖిల్ 20 తోడ్పాటు తో సాధ్యం అయింది. శివాజి 4, వేద 2 వికెట్లు తీశారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన కదిరి జూనియర్ టైగర్స్ జట్టు 120 పరుగుల కు ఆల్ఔట్ అయ్యారు. ఆఫ్రాజ్ 40 లిఖిత్ 20 పరుగులు చేశారు. బాలాజీ 4,నిర్వీ జ్ఞ, అఖిల్ చెరో రెండు వికెట్లు తీశారు.మధ్యాహ్నం మ్యాచ్ లో కదిరి టైటాన్స్ జట్టు 30 ఓవర్లలో 95 పరుగులు చేశారు. ప్రణయ్ 32 సాద్ 20 పరుగులు చేశారు. సంతోష్ 2 వికెట్లు తీశారు. కదిరి రైసింగ్ స్టార్స్ జట్టు సారథి తరుణ్ అజేయ అర్ధ శతకం ( 50 ) సంతోష్ 22 సహకారం తో చివరి ఓవర్ లో విజయం అందుకొన్నారు. నంద కిషోర్ 4 వికెట్లు తీశారు. ఈ పోటీలను సీనియర్ క్రీడాకారుడు, జిల్లా క్రికెట్ సంఘం కోశాధికారి షబ్బీర్ టాస్ వేసి ప్రారంభించి ఉత్తమ ప్రదర్శన చూపిన విక్రమ్, శివాజి, ఆహిల్ కి మెడల్స్ అందించారని కోచ్ నజీర్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అక్కులప్ప, సీనియర్ క్రీడాకారులు మహబూబ్ బాష, మనో హర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిగా... శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం లో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేళ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని శోభాయమా నంగా అలంకరించారు. సాయంత్రం వేళ భక్తుల సమక్షంలో ఘనంగా మంగళ హారతి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99లో 10వ తరగతి చదివిన పూ ర్వ విద్యార్థులు అక్టో బర్ 12న ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుక లతో పాటు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 27 సంవత్స రాల తర్వాత పూర్వ విద్యార్థులు, ఉపాధ్యా యులు ఒకే వేదికపై కలుసుకోవడం విశేషం.ఈ సందర్భం గా గత జ్ఞాపకాలను పంచుకుంటూ పూర్వ విద్యార్థుల మధ్య బంధాన్ని బలపరిచే కార్యక్రమాలు, ఉపా ధ్యాయుల సన్మానా లు, అనుభవాల పంచుకోవడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సహాధ్యాయులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.



# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : గర్భవతులు, వృద్ధు లు, పిల్లలు ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు అవసరమని మహి ళల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ ఎంతో అవసరమని ఇందుకోసం ప్రభుత్వాలు రూపొందించే పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వినియోగంలో ప్రజలందరూ బాధ్య తగా భావించి పాలుపంచుకోవాలని సి హెచ్ ఓ ప్రమీల పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటా పురం నందు ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ సుశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నందు ఆమె పాల్గొంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్య అంశాలకు ముఖ్యంగా అసంక్రమణ వ్యాధు లైన పలు రకాల క్యాన్సర్ వ్యాధులకు ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల సంయుక్త నిర్వ హణతో పరిచయం చేయబడిన స్వస్త్ నారీ సుశక్త్ పరివార్ అభియాన్ ప్రతిష్టాత్మ కమైన కార్యక్రమంను అందరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. స్త్రీలకు తరచూ వచ్చే రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ వ్యాధు లతోపాటు మాత సంరక్షణ సేవలు, టీకాలు, క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, పోషకా హార సలహాలు, బి పి, షుగరు, సికిల్ సెల్ అనీమియా వంటి వైద్య ఆరోగ్య సేవలు ఈ కార్యక్రమం సంద ర్భంగా ఏర్పాటు చేసే వైద్య శిబిరాల ద్వారా పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ రూపంలో లభిస్తాయని తెలి పారు. కాగా ఈ కార్య క్రమంలో పాల్గొన్న నాయకులు స్థానిక సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివా సులు, నారపరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ప్రభుత్వం పథకాలు, సంక్షేమ కార్యక్ర మాల లో ప్రజల భాగస్వామ్య అవసరం, ఆవశ్య కత ను వివరించారు. వైద్య సిబ్బంది ధన లక్ష్మి, అరుణ జ్యోతి, కిరణ్మయి, అశ్విని, అరుణ, గోపాల్ నాయక్, ప్రభాకర్, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిజాయితీ.. పోగొట్టుకున్న సెల్ ఫోన్, పర్స్ అందజేత



**కదిరి, మేజర్ న్యూస్:** బస్సులో ప్రయాణి కుడు పోగొట్టుకున్న పర్స్, సెల్ ఫోన్ అంద జేసి తన నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్ వెంకటేష్ నాయక్. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరు నుంచి చింతామణి మీదుగా కదిరి డిపోకు చెందిన బస్సు కదిరికి చేరు కుంది. చింతామణి నుండి కదిరి నరసింహ స్వామి దేవాలయానికి ఓ ప్రయాణికుడు బస్సులో ప్రయాణించాడు. కదిరి జీవిమాను సర్కిల్లో ప్రయాణికులు బస్సుదిగారు. దేవాల యానికి వెళ్లే హడావుడిలో ఒక ప్రయాణి కుడు తన వద్ద ఉన్న పర్సు (వక్కాకు బ్యాగు ) బస్సులో మర్చిపోయింది. డ్యూటీలో ఉన్న డ్రైవర్ బి.వెంకటేష్ నాయక్ తన డ్యూటీ దిగుతుండగా బస్సు లో ఫోన్ మోగింది. పర్సు లో ఫోన్ మోగు తున్నట్లుగమనించిన డ్రైవర్ పర్సు తీసు కున్నారు. వెంటనే సంబంధిత చాట్ డ్యూటీ కంట్రోలర్ ఉత్తన్న వద్దకు తీసు కెళ్లాడు. అంతలోపే ఫోన్ రింగ్ కావడంతో ఫోన్ లిఫ్ట్ చేయడంతో చింతామణికి చెందిన ప్రయాణికులకు చెందినదిగా గుర్తించారు. ఫోన్ వాకప్ చేసి ప్రయాణికురాలు కుమారుడు చింతామణి శివకుమార్ కు అందజేశారు. ఫోను పర్సు అందుకోవడం తో డ్రైవర్ నిజాయ తీని ప్రయాణికులు కొనియాడారు. ఫోన్ అందజేసే కార్యక్రమం లో డ్రైవర్ వెంకటేష్ నాయక్, సంబంధిత కంట్రోలర్ ఉత్తన్న, ఎంప్లాయిస్ యూని యన్ ప్రచార కార్య దర్శి కే.హరికుమార్ ఉన్నారు.

# టీటీడీ పరకామణిలో నిధులు మాయమైన సంఘటన బాధాకరం : లేపాక్షి కూటమి నాయకులు..

### వైసిపి నాయకులు కేసును నీరుగార్చారు. – గోడ పత్రికలు విడుదల చేసిన నాయకులు..



లేపాక్షి మేజర్ న్యూస్ : – ప్రపంచంలోనే అతి పెద్దదైన తిరుమల తిరుపతి దేవస్థానం గత వైసిపి ప్రభుత్వం లో 200 కోట్ల నగదును పరకామణిలో పనిచేస్తున్న ఒక టిటిడి ఉద్యోగి దొంగలించడం సిగ్గుచేటని లేపాక్షి మండల కూటమి నాయకులు కన్వీనర్లు అభిలాష్, బాలాజీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, ఆనంద్ కుమార్, చంద్రశేఖర్ లు వాపోయారు ఆదివారం రోజు స్థానిక నంది విగ్రహం వద్ద నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీటీడీ చైర్మన్ గా పనిచేసిన భూమన కరుణాకర్ రెడ్డికి తెలియకుండా పరకామణిలో పనిచేస్తున్న కీలక ఉద్యోగి 200 కోట్ల నగదు దొంగలించడం సాధ్యమవుతుందా అని కూడా ప్రశ్నించారు,100 కోట్లు మాత్రమే టీటీడీకి వాపసు ఇచ్చి మిగిలిన 100 కోట్లను ఏమి చేశారని ప్రశ్నించారు, విజిలెన్స్ సోదాల్లో బయటపడడంతోనే ఈ నగదు విషయం తెలిసిందన్నారు, దీంతోపాటు పవిత్రమైన ప్రసాదంలో కూడా కల్తీ చేసి ప్రజలకు పంచిన విషయం తెలిసిందే ఇలాంటి విషయాలన్నీ కూడా ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ఆదివారం నాడు మహా పాపం అన్న గోడ పత్రికలను విడుదల చేసామన్నారు ప్రజలు కూడా గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన దొంగతనాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, చిలమత్తూరు సింగల్ విండో ప్రెసిడెంట్, లేపాక్షి కి చెందిన అరుణ, టిడిపి నాయకులు గలిబిపల్లి శివశంకర్, మాజీ కోఆప్షన్ మెంబర్ షక్షావలి, గోవిందు, డిష్ మంజు, హోటల్ బసవరాజు, అంగడి అంజి, మూర్తి, చిదంబర్ రెడ్డి , తిప్పారెడ్డి, ఎన్.బి.కె మూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### – పట్టణ సిఐ నగేష్ బాబు



మడకశిర, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద పట్టణ సిఐ నగేష్ బాబు ఆధ్వర్యంలో .ఫోక్సో కేసులలో అదేవిధంగా ఇతర కేసులలో గతంలో నిందితులుగా ఉన్న రౌడీషీటర్లను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ నగేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఆదివారం నిందితులు పోలీస్ స్టేషన్ కు రావాలన్నారు. మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన నిందితులను హెచ్చరించారు. మహిళలపై నేరం చేసే వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేసి నిత్యం నిఘా ఉంచడం జరుగుతుందని, మరల నేరం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. అటువంటి నేరస్థుడిని అలవాటు పడిన నేరస్తుడిగా పరిగ ణించి న్యాయస్థానంలో శిక్షలు కఠినంగా పడేవిధంగా చూస్తామన్నారు. మండల పరిధిలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతిరోజు శక్తి టీం ద్వారా అన్ని ప్రాంతాలలో తిరిగి సమాచారం సేకరించి మహిళల రక్షణకు నేరస్తుల శిక్షకు చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ నగేష్ బాబు తెలిపారు.

# మొదటి రోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని పునర్నిర్మిస్తాం..

- ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారాత్సోవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, 9మంది సభ్యుల ప్రమాణ స్వీకారం
- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక.. రూ.4.50కోట్ల నిధులు వచ్చాయన్న ఎమ్మెల్యే

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అనంతపురంలోని మొదటి రోడ్డులోని శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని రూ.4.50కోట్లతో పునర్నిర్మిస్తామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన సతీమణి శ్రీలక్ష్మితో కలసి కాశీ విశ్వేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరిని ఎంపిక చేశారు. మొత్తం 10 మంది సభ్యులతో కమిటీని ఎంపిక చేశారు. కాశీ విశ్వేశ్వర కోదండ రామస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులుగా దొండ్లగు రాజు, బోయ వెంకటరమణమ్మ, దేవరకొండ రత్నమ్మ, వనితా బాయ్, సోంపల్లి చరణ్ తేజ్, ఆదిశేషయ్య, రాధా, అనంత కుమారి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కిషోర్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం తర్వాత ఛైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి



చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో ఆలయ కమిటీని ఘనంగా ఎంపిక చేసినట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒక పండుగ వాతావరణంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగిందన్నారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుని అడిగిన వెంటనే రూ.4.50కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో 20శాతం దాతల సహకారం అవసరం ఉంటుందన్నారు. ఆలయాల దూపదీప నైవేద్యాలకు అందించే మొత్తాన్ని పెంచుతున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో చర్చిలు, మసీదులకు కూడా పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ ఛైర్మెన్ జె ఎల్ మురళీధర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, డైరెక్టర్లు చల్లా లక్ష్మీప్రసాద్, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, జనసేన నాయకుడు జయరాం రెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్ జనబలం బాబా, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, టిడిపి నాయకులు సింగవరం రవి, రాయల్ మధు, దాడి శ్రీనివాస్ చౌదరి, నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, మణిరవి వాల్మీకి, దాడి మల్లికార్జున మహిళా నాయకురాలు వడ్డే భవాని, చరిత కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాషువా సాహిత్యం మానవత్వానికి వేదిక

- గుర్రం జాషువా జయంతి వేడుకలలో మంత్రి సత్య కుమార్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : తెలుగు దళిత సాహిత్య పితామహుడు, విప్లవాత్మక కవి కవి కోకిల గుఱ్ఱం జాషువా సాహిత్యం మానవత్వానికి వేదిక అని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. జాషువా 130వ జయంతి వేడుకలను జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో ఘనంగా నిర్వహించారు.మొదట అనంతపురం ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న గుఱ్ఱం జాషువా విగ్రహానికి, జిల్లా ప్రజాపరిషత్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సప్తగిరి సర్కిల్ వరకు గుఱ్ఱం జాషువా చిత్రపటాన్ని పల్లకిని బిజెపి నాయకులతో కలిసి మంత్రి సప్తగిరి సర్కిల్ నుండి అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్ వరకు ఈ మహోత్సవాన్ని వైభవంగా కొనసాగించారు. అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ కవి కోకిల గుఱ్ఱం జాషువా తెలుగు ముద్దుబిడ్డ, ఆయన కవిత్వం ఎంత విస్తారమో, ఎంత వైవిధ్యభరితమో చూస్తే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ప్రతీ అంశాన్ని ప్రత్యేకంగా తనదైన శైలిలో మలిచి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త దిశను చూపించారని కొనియాడారు. ఆయన కవిత్వం అన్యాయం, అసమానతలను సూటిగా ఎదుర్కొని సమానత్వానికి, మానవత్వానికి వేదిక అయిందన్నారు. ఇలాంటి మహానుభావుడు తెలుగు సాహిత్యంలో పుట్టడమే అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కే. చిరంజీవి రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు, సాహితీ వేత్తలు, నాయకులు కార్యకర్తలు బహుళ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి ఎమ్మెల్యేకి గ్రంథాలయ ఉద్యోగ సంఘం నాయకుల సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్రశాసనసభ సమావేశాల్లో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రశ్నోత్తరాల సమయంలో పలు అంశాలను గురించి ప్రస్తావించిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డిని రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి పై ఎమ్మెల్యే స్పందించి మాట్లాడడం హర్షనీయమన్నారు. గ్రంథాలయ పన్నులు సకాలంలో కడితే సమస్యలు ఉండవని, ఉద్యోగులకు 010 పద్దు నుండి జీతాలు ప్రభుత్వం చెల్లించినట్టైతే పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి వచ్చే సేస్సు ద్వారా గ్రంథాలయాలు అభివృద్ధి సాధ్యమైతుందని ఆదిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యేను వారు కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఉద్యోగులు ప్రస్తావించిన అంశాలను,ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, కమ్మన్న, ప్రతాపరెడ్డి, శ్రీనివాసులు, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, బొజ్జెనాయక్,గోవిందు, ఖాజా మొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట


## ఘనంగా ఒడిసలమ్మ దేవస్థానంలో నవరాత్రుల వేడుకలు




మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఒడిస లమ్మ దేవస్థానంలో నవరాత్రుల సందర్భంగా శనివారం అమ్మవారి కి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుతగా అమ్మవారిని ఉదయం నుండి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల ఆరవ రోజు సందర్భంగా శనివారం అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అనంతరం దర్శనానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# శ్రీ వారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక














## నేటి యువతకు భగత్ సింగ్ మార్గదర్శకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని ఏఐఎస్ఎఫ్, ఏఐ వై ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న సర్దార్ భగత్‌సింగ్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చూపిన త్యాగస్ఫూర్తి, ధైర్యసాహసాలు, విప్లవవాద ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని,దేశంలో పెరుగుతున్న అసమానతలు, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వ్యసనం, కార్పొరేట్ దోపిడీ వంటి సమస్యలను ఎదుర్కోవడంలో యువత భగత్‌సింగ్ ఆత్మస్ఫూర్తిని అవలంబించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లయ్య స్వామి మాట్లాడుతూ, విద్య, ఉపాధి, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలలో యువతకు అవకాశాలు లభించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో భగత్‌సింగ్ పోరాటం చూపిన మార్గంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపా అధ్యక్షులు దేవేంద్ర, సహాయ కార్యదర్శులు ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర కార్యదర్శి శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ ఆనంద్ నగర కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు బాబ్జాన్ ప్రశాంత్ ఏఐవైఎఫ్ నాయకులు రాంబాబు సురేంద్ర,అశోక్, కన్న,తేజ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న డాక్టర్ విజయ సాయికుమార్



అనంతపురం, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని పర్యావరణ కాపాడకపోతే మానవుని యొక్క మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఇప్పటికే చాలా వరకు పర్యావరణం కు ఉప్పు వాటిల్లుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సూరజ్ గ్రాండ్ హెూటల్లో లిసాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ కి మదర్ ఇండియా బుక్ ఆఫ్ కాల్ రికార్డ్స్ ధ్రువీకరణ ప్రశంస పత్రాన్ని ఆయన అందించారు. ఇప్పటివరకు దాదాపు 21 సంవత్సరాలుగా లిపర్యావరణ పరిరక్షణలో భాగంగా మరియు ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా క్రమం తప్పకుండా 21 సంవత్సరాలుగా ఈ మట్టి విగ్రహాలను పంపిణీ చేసినందుకుగాను మదర్ ఇండియా బుక్ ఆఫ్ పోల్ టికెట్స్ లో వరల్డ్ రికార్డ్స్ లో చోటు లభించిందని దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని మంత్రి అందించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ చేతుల మీదుగా అందుకున్నారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి సందిరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప ఖనిజం చోరీపై సిబిఐతో విచారణ జరిపించాలి

### బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్



అనంతపురం, మేజర్ న్యూస్ : నిన్నటి రోజున శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శాసన సభ్యులు కాల్వ శ్రీనివాసులు ఎంక్వయిరీ ని కోరడం చాలా సంతోషకరంగా ఉంది. కానీ ఈ ఎంక్వయిరీ సిబిఐ తో జరిగితే నిష్పక్షపాతంగా ఉంటుందని ప్రజలు మరియు మా మనవి. కానీ ఈ ఎంక్వయిరీ 2019 నుండి 2025 వరకు జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది ఇలా చేయగలిగితే ఇలాంటి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి తగిన శిక్ష పడుతుంది అని రాయదుర్గం ప్రజలు నమ్మకం ఎమ్మెల్యే గారు శాసనసభలో మాట్లాడినది ప్రజలు విన్నారు మరియు మాజీ ఎమ్మెల్యే మాట్లాడినది ప్రజలు విన్నారు. దీనిలో ఏది నిజం? అనేది బట్టబయలు కావాలంటే సిబిఐ విచారణ తప్పనిసరి. అప్పుడు నిజమైన చోరీదారులు ఎవరో బయటపడతారు. త్వరలో చోరీ జరిగిన ప్రదేశాన్ని. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకత్వం. ఓబులాపురం మైనింగ్ ని సందర్శిస్తుందని. తెలియజేస్తున్నాం సుమారు లక్ష టన్నులు ఉన్న ఇనుప ఖనిజం. ఇప్పుడు ఎంత ఉంది ఎంత చోరీ జరిగింది అనే విషయాన్ని సిబిఐ ద్వారా అయితే నిష్పక్షపాతంగా బయటపడతాయని మా నమ్మకం. కావున దీనిపైన స్థానిక ఎమ్మెల్యే గారు కారు స్పందించి. సిబిఐ విచారణను కోరాలని మా మనవి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కొల్లాయప్ప జిల్లా నాయకులు జిల్లా జిలాన్ భాష మరియు మల్లికార్జున పాల్గొన్నారు. లిఇట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ప్రధానంగా డిమాండ్ చేశారు.

## ఆర్డీటీకీ ఎఫ్‌సిఆర్ఏ సాధన కోసం ప్రజా పోరాటాలు చేపడతాం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద నిర్మూలనే ఏకైక లక్ష్యంగా సేవలందిస్తున్న ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ కోసం ప్రజా పోరాటాలు చేస్తామని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహానికి ఆర్డీటి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నివాళులుర్పించారు. అనంతరం విలేకరులతో కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలో 1969 లో ఆర్డిటిని స్థాపించి... 56 సంవత్సరాలుగా విద్య, వైద్యం, గృహ నిర్మాణ, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సేవలందించిన ఆర్డీటీ ని ఎప్పటికీ మరిచిపోలే మన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం బాధాకరమన్నారు.ఇప్పటికే ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయాలని అఖిలపక్ష కమిటీ దశలవారీగా ఉద్యమాల్లో ఈనెల 29న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడికి పిలుపునిచ్చిందన్నారు.అయితే విజయదశమి సందర్భంగా రాజకీయ పార్టీలు కుల సంఘాల సూచనల మేరకు వాయిదా వేసుకుంటూ అదే రోజు నూతన కలెక్టర్ కు ఆర్డీటీని కాపాడాలని అఖిలపక్షి కమిటీ వినతి పత్రం అందజేస్తామన్నారు.పండగ తర్వాత ప్రక్కించిన ఉద్యమ కార్యాచరణ కొనసాగుతుందన్నారు.సోమవారం పీజీఆర్ఎస్ లో ఆర్డీటి ఎఫ్ సిఆర్ఏ రిజిస్ట్రేషన్ చేయాలని అర్జీ ఇవ్వడానికి అన్ని కుల ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు విద్యార్థి మహిళా యువజన సంఘాలు ఉదయం 10 గంటలకు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహం దగ్గరకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ఇందివర్,వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక కె.వి. రమణ, ఐఎఫ్టియు బి సురేష్, ఐ ఎమ్ ఎమ్ బాష,బహుజన యువసేన చంద్ర చర్ల హరి,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి,లక్ష్మీదేవి,బేడ బుడగ జంగం అంజి, ఎమ్మార్పీఎస్ చిన్న ఆంజనేయులు,బడికి రాజు,సామాజిక ఐక్యవేదిక శంకర కుళ్లాయప్ప,కళాకారులు ఎర్రి స్వామి,ఈశ్వర్,కమిటీ నాయకులు రామకృష్ణ,సూర్యనారాయణ,సంజీవ,గంగాధర్ పాల్గొన్నారు.

## అగళి మాదిగల శ్మశాన వాటికను అభివృద్ధి పరచండి



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి గ్రామం మాదిగలకు చెందిన స్మశాన వాటికలో కనీస అవసరాలైన విద్యుత్తు, నీరు, బర్నింగ్ షెడ్డు, కమ్యూనిటీ భవనం, ప్రహరీ గోడ, లను నిర్మించి అభివృద్ధి పనులు చేయాలని దళిత నాయకులు భోజరాజు, నిజ లింగప్ప, నాగేంద్ర,నాగోజి, నాగరాజు, నరసింహమూర్తి, హనుమంతరాయప్ప, నరసప్ప, నరసింహప్ప, భూతన్న, కరియప్ప, రామన్న తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అగళి గ్రామంలో మాదిగ కులానికి చెందిన వారు సుమారు 600 కుటుంబాలు నివసిస్తున్నారు. అగళి మాదిగలకు ఎం.ఎం. పాల్యం గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా సర్వేనెంబర్ 248-1 లో విస్తీర్ణం 1-98 ఎకరాల భూమిని ప్రభుత్వం మాదిగల స్మశాన వాటికకు కేటాయించింది. మాదిగలు ఎవరు మరణించిన ఇక్కడ పూడ్చి పెట్టి అంత్యక్రియలు జరుపుతారు. గ్రామాల బయట విషం తాగి చనిపోయిన, ఆత్మహత్య చేసుకున్న, ఆసుపత్రిలో అనారోగ్యంతో చనిపోయిన అలాంటి శవాలను ఊరిలోకి తీసుకురాకుండా స్మశాన వాటికలోనే రాత్రంతా వారి కుటుంబ సభ్యులు దగ్గరుండి షామియానాలు వేసుకుని చీకట్లోనే శవానికి కాపలా ఉంటూ రాత్రంతా అగ్గి వేసుకొని ఆరుబయట మేల్కొని ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో మాదిగలకు ఊరు వదిలి బయట చనిపోతే కర్మకాండలకు సుమారు 20 వేల రూపాయల దాకా ఖర్చు వస్తున్నది. త్రాగడానికి,కాళ్లు కడుక్కోవడానికి నీరు లేక, వర్షం వస్తే తడుస్తూ ఆరుబయటనే ఉంటూ కట్టెలు తెచ్చి శవాన్ని కాల్చాలి లేక పూడ్చి పాతి పెట్టాల్సి ఉంది. శవాన్ని పూడ్చే వరకు నక్క, కుక్కలకు కాపలా ఉండాల్సిన పరిస్థితి, కావున మాదిగల స్మశాన వాటికలో కనీస అవసరాలైన స్మశాన వాటికకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, శవాన్ని కాల్చడానికి బర్నింగ్ షెడ్ మంజూరు చేయాలని, నీటి కోసం కొత్తగా బోరుబావిని మంజూరు చేసి త్రవించాలని, శవం దగ్గర వేచి ఉండడానికి ఒక కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని, స్మశాన వాటికకు విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని అగళి గ్రామానికి చెందిన మాదిగలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్నారు. ప్రస్తుతం స్మశాన వాటికలో ముళ్ళ చెట్లు ఏ పుగా పెరిగి నడవడానికి వీలు లేకుండా ఇబ్బందికరంగా ఉందని ఉపాధి హామీ పథకంలో జంగిల్ క్లియరెన్స్ కింద పనులు చేపట్టి ముళ్ళ చెట్లను తొలగించాలని మాదిగలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు తల్లి పేరుతో మొక్కలను పెంచి సంరక్షించాలి

### -మంత్రి సత్య కుమార్ యాదవ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నమో వనం %-% ఏక్ పెడ్ మాకే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) ఉద్యమంలో భాగంగా ఆదివారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి సమీపంలో ఉన్న చిరంజీవి రెడ్డి కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక వృక్షాన్ని నాటి దాన్ని సంరక్షించడం ద్వారా సమాజానికి మేలుచేయవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు హరిత వాతావరణాన్ని అందించడమే కాకుండా, తల్లి స్మరణను సజీవంగా నిలుపుతాయని అభిప్రాయపడ్డారు. బిజెపి కేవలం రాజకీయ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారానికే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని విశ్వసించే పార్టీ అని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 17న మోడీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు పదిహేను రోజులపాటు దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, చెట్ల పెంపకాలు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సేల్స్ కన్వీనర్ కె చిరంజీవి రెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్రం జాషువాకు ఘన నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహాకవి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం ఆధ్వర్యంలో ఆదివారం పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్వం ద్వారా సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు సుబ్బన్న, సభ్యులు సుగప్ప పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి నిత్య సురభి చేయూత




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్టు సభ్యులు మా తమ్ముడు కమలాకర్, వారి సతిమణి భాగ్యలక్ష్మి, వారి కుమార్తె చిరంజీవి తేజస్వి పుట్టినరోజును పురస్కరించుకొని నగర శివారులో ఉన్నటువంటి ఆటో డ్రైవర్ శివ అనారోగ్య పరిస్థితి వల్ల వెన్నెముక ఆపరేషన్ జరిగినది అలాగే వారి భార్య ఈశ్వరి ప్రస్తుతము గర్భవతి గత 14 సంవత్సరములుగా వాళ్లకు పిల్లలు లేరు ఆమె పూర్తి విశ్రాంతి తీసుకోవాలి ఇలాంటి పరిస్థితుల్లో మన పుట్టినిల్లును ఆశ్రయించినారు. వారికి అండగా రెండు నెలలకు సరిపడా 33 రకాల నిత్యవసరాలను అలాగే ఒక బియ్యం ప్యాకెట్ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే శివ అనారోగ్యానికి గురికావడం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారి కుటుంబానికి సహాయం అందించినందుకు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కవీన్ ఆదిత్య, ఎర్రి స్వామి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ జిటిఎస్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరుకున్న సింహగిరి జట్టు..

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో అభిమన్యు యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెస్సార్, జిటిఎస్,జిల్లాస్థాయి లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం రోజు సెమీఫైనల్ ఒకటవ మ్యాచ్ లో సింహగిరి, ఫ్రెండ్స్ జట్లు తలపడ్డాయి.ఈ మ్యాచ్ ను మడకశిర మున్సిపల్ చైర్మన్,నరసింహ రాజు, తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి తిమ్మరాజు,అభిమన్యు,యూత్ ఆర్గనైజేషన్, కార్యదర్శి నాగేంద్ర,సీనియర్ క్రికెట్ ప్లేయర్స్, డాక్టర్ రవిశంకర్,రిపోర్టర్, వేణుగోపాల్,లు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. మొదట ఫ్రెండ్స్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.మొదట బ్యాటింగ్ చేసిన సింహగిరి మడకశిర జట్టు19.2 ఓవర్లతో 154 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ జట్టు 12 ఓవర్లతో 87పరుగులకు ఆల్ అవుట్ అయింది. మడకశిర సింహగిరి జట్టు బౌలర్ కార్తీక్ ఐదు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు ఎంపికయ్యారు. చివరకు మడకశిర సింహగిరి జట్టు ఫైనల్ కు చేరుకుంది. ఈ సందర్భంగా..మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు మాట్లాడుతూ.. క్రీడాకారులకు గెలుపు ఓటములు సహజమని వీటిని అందరూ సమానంగా తీసుకోవాలని మనమందరం ఒక కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి స్నేహభావంతో ముందుకు సాగాలని ఆయన తెలియజేశారు.



# పురంలో వీరంగం సృష్టిస్తున్న గ్రామ సింహాలు

**- టీచర్స్ కాలనీలో చిన్నారి మోక్షితపై తీవ్ర దాడి - పట్టించుకోని మున్సిపల్ అధికారులు**







**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ ప్రజలను గ్రామ సింహాలు (వీధి కుక్కులు )హడలెక్కిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఆదివారం ఉదయం మోక్షిత అనే చిన్నారిని అతి దారుణంగా కరిచాయి. ఇంటి బయట ఆడుకుంటుండగా చిన్నారిపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి ఒళ్లంతా చిద్రం చేశాయి. వెంటనే తల్లిదండ్రులు గమనించి కుక్కల నుండి చిన్నారుని విడిపించి వెంటనే హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.పట్టణంలో పిల్లలపై వీధి కుక్కల దాడులు మొదటిసారి కాదు గతంలో కూడా చాలా ఘటనలు జరిగాయి మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లుఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని విచ్చలవిడిగా మాంసం దుకాణాలు ఉండటంతో ఆ మాంసాన్ని రుచి మరిగిన వీధి కుక్కలు నివాస ప్రాంతాల్లో ఉన్న జనాల పైకి దాడి చేయడానికి వస్తున్నాయి.



వీటివల్ల పిల్లలు ఒంటరిగా బయటకు రావాలంటే భయపడు తున్నారు. మందల మందలు గా వీధుల్లో సంచరిస్తూ వీర స్వైరం చేస్తున్నాయి. వీధి కుక్కలు కట్టడి లో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. పట్టణంలో వీధి కుక్కలను మున్సిపల్ అధికారులు కుక్కలను పట్టుకుని హ్యాంటర్ బ్యాక్ వ్యాక్సిన్ స్టెర్విబేషన్ చేయాలి కానీ అవి ఏమి చేయడం లేదు, కనీసం కుక్కల బెడద నుంచి వచ్చిన ఫిర్యాదులు కూడా పట్టించుకోవడంలేదని స్థానికులు పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ఉద్యోగుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**- ఆల్ మేవా సంఘం డిమాండ్**



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ) సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై . ఫక్రుద్దీన్ అధ్యక్షతన అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశంనిర్వహించి పలు అంశాలపైచర్చించి తీర్మానించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ గత16నెలలుగా ఉద్యోగు లు ,ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్లు అనేకసమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న అన్నీ బకాయిలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత 27 నెలలుగా ఇంత వరకు12వ పిఆర్ సి ఏర్పాటు కావడం లేదని మధ్యంతర భృతి 30 శాతం మంజూరు చేయాలని పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనిప్రభుత్వాన్నికోరారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై ఫక్రుద్దీన్ మాట్లాడుతూ అర్హులైన మైనార్టీ ఉద్యోగులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పదోన్నతులు ల్పించాలని, మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి జిల్లా కేంద్రంలో మైనార్టీ స్టడీ సర్కిల్ఏర్పాటుచేయాలని,ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రధానమంత్రి 15 సూత్రాలపథకం అమలు చేయాలని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కొరకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి ఫారుక్ మహమ్మద్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతున్నదని, కారుణ్య నియామకాలనుకూడావీలైనంత త్వరగా ఆయా శాఖలో భర్తీ చేయాలని సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిత్యవసరధరలు అధికమవుతున్న సమయంలో పెండింగ్ లో ఉన్న డి ఏ సమస్యను ప్రభుత్వంవెంటనేపరిష్కరించాలని కోరారు. దీర్ఘకాలంగా ఉన్న కార్మికులు ఉద్యోగుల ,ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పెన్షనర్ల కుటుంబాలకు తగిన విధంగా ఆర్థిక బకాయిలను మంజూరు చేసి ఆదుకోవాలని, పిఆర్సిడిఎ బకాయిలు వేల కోట్ల రూపాయలు ఉద్యోగికి అందని ద్రాక్షగా మిగిలాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆల్ మేవా జిల్లా అధ్యక్షులు షేక్షా వలి, కార్యదర్శి ఫరూఖ్, నాయకులు ఫక్రుద్దీన్, అన్వర్, రసూల్ అష్రఫ్ అలీ, దౌలా, రఫీ మహబూబ్ బాషా, సర్దార్ పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన

చిలమత్తూరు, మేజర్ న్యూస్: గ్రామీణ బాలికల ఎదుగుదలకు, ఆరోగ్య కరమైన జీవన విధానానికి, ఆత్మవి శ్వాసం పెంపొందిం చడానికి లైఫ్ స్కిల్స్ శిక్షణలు దోహద పడతాయని వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు పేర్కొ న్నారు. ఈ మేరకు ఆదివారం నుండి మండలంలోని వీరాపురం, చిలమత్తూరు,కోడూరు, దీమకేతే పల్లి, టేకులోడు, సోమగట్ట వీరపురం ,వెంకటాపురం,లక్ష్మీపురం ప్రాంతంలో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కిశోర బాలికలకు అవగా హన కార్యక్రమాలు నిర్వహించారు. మాసిక ఆరోగ్యం, పోషణ, ఆహార ప్రణాళిక, శారీరక ఆరోగ్యం, భద్రత, భవిష్యత్ ప్రణాళిక, డిజిటల్ లిటరసీ వంటి అంశాలపై వివరించారు. బాల పంచాయత్ ఫారం చేయడం జరిగింది. బాలికలు తమ నిర్ణయాలు తాము తీసుకునే ధైర్యం కలిగేలా చేయడమే లక్ష్యమని నిర్వాహ కులు స్పష్టం చేశారు.



కార్యక్రమాన్ని గ్రామస్తులు, తల్లిదం డ్రులు అభినందిం చారు. గ్రామాల పెద్దలు, అంగన్వాడీ వర్కర్స్ సహకారంతో 11 నుండి 18 సంవ త్సరాలు గల అమ్మా యిలకు 5 జీవన నైపుణ్యాలను వివరిం చటం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా హాజరు కావడం జరిగింది. 6 రోజులు నుండి ఈ ప్రోగ్రామ్ విజయవంతం చేశారు. వాసవ్య మహిళా మండలి సంస్థ సభ్యులు పిసి రాజ్యలక్ష్మి ,కౌన్సిలర్స్ డి. నందిత, టీ.గీత , కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ నిర్వ హించటం జరిగింది.

# డీ జెడ్ బి ఐ .కామ్ వెబ్సైట్ ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**అనంతపురం, మేజర్ న్యూస్** డీజెడ్‌బిఐ .కామ్ వెబ్సైట్ ప్రారంభించిన ఆరోగ్య, కుటుంభ సంక్షేమ శాఖ, ఆయుష్ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్ లో ప్రారంభించారు. డి జెడ్ బి ఐ ప్రైవేట్ లిమిటెడ్,బెంగళూరు అనే ఒక స్టార్ట్ ఆప్ కంపెనీ ఆయుష్ వైద్యులను ప్రపంచ నలుమూలల ఉన్న ఎవరైనా స్వస్థత మరియు ఆయుష్ చికిత్స లను (ఆయుర్వేద,యోగ , నాచురోపతి, యునాని,సిద్ధ మరియు హోమియోపతి ) కోరుకునే వారికోసం వైద్యులచే వైద్యసేవల కొరకు తయారు చేయబడిన ఒక ఆన్ లైన్ వేదిక ద్వారా ఆయుష్ వైద్యులను,హాస్పిటల్స్ ను క్లినిక్ లను ,వైద్య వృత్తి లో ఉన్న ఇతర నిపుణులను, ఫార్మసీలను ,ల్యాబ్ లను మరియు స్వస్తియన్ లను(ఆరోగ్యం పొందాలని కోరుకునే వారు) వీరందరినీ ఒక ఏకీ కృత వేదిక ద్వారా అనుసంధించటం ద్వారా ఇంటివద్దకె వైద్యము, ఆన్ లైన్ ద్వారా వైద్యులను సంప్రదించటం, వైద్యులు వీడియో కన్సల్టేషన్ ద్వారా స్వస్తియన్లకు (రోగులకు) చికిత్స లను అందుబాటులోకి తేవడం, అంతేకాక భారత్ దేశంలోని ఏమూలలకైనా కొరియర్ ద్వారా నేరుగా మందులు పంపించే వెసలు బాటు ఇలాంటి అనేక సౌకర్యాలతో సంప్రాదాయా ఆయుష్ వైద్య వెబ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డి ఐ జెడ్ బి ఐ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ దాకవరపు సురేష్ మాట్లాడుతూ... మా సంస్థ తమ సభ్యులకు ఒక సంవత్సరం పాటు పూర్తిగా ఉచితంగా సాఫ్టవేర్ పరిష్కారాలను అందించటం ద్వారా సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతలను శక్తివంతం చేస్తాము.వైద్యులు సేవలందించే క్రమం లో మా సాంకేతికత ద్వారా వారి శ్రమని తగ్గించి మెరుగైన వైద్యం అందించటానికి తోడ్పాటు అందిస్తామన్నారు. అంతరాలను తగ్గించడం,నమ్మకాన్ని పెంపొందిం చడం సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యం అని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో డి ఐ జడ్ బి ఐ హెల్త్ , వెల్నెస్ హెడ్ డా. రజిత యాదవ్ వీరబోయిని, కో ఫౌండర్ , డిజబీఐ నతురయి హెల్త్, వెల్నెస్ హాస్పిటల్ బెంగళూరు మరియు డాక్టర్ నాగేశ్వర రావు వీరబోయిని చైర్మన్ గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ అనంతపురము ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికులకు బ్యాంకు చెక్కుల అందజేత

## దసరా కానుకను అందించిన రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బి

## 50వేల చెక్కులను అందించి మానవత్వం చాటుకున్న మహబూబ్ బి

**అనంతపురం, మేజర్ న్యూస్** : ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఈరోజు రుద్రంపేట పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతులు మీదుగా 50 వేల రూపాయల అక్షరాల 50 వేల రూపాయల బ్యాంకుచెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి పంచాయతీ రాజ్ భాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వెంకట్రాముడు అక్కమ్మ జయమ్మ కాజా నాగమణి ఎంఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శప్రాయం.

## మౌలానా ఇబ్రహీం ఖలీల్ సాబ్



**అనంతపురం, మేజర్ న్యూస్** : ముస్లింలకు ఆరాధ్య దైవంగా కొని ఆడపడుతున్న హజరత్ మహమ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శమని కేరళకు చెందిన మాదీన్ అకాడమీ పౌండర్ , చైర్మన్ మౌలానా ఇబ్రహీం ఖలీల్ సాబ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం అనంతపురంలోని రామత్ నగర్ లోని గౌసియా మసీదులో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో పవిత్ర ఖురాన్ పఠనం, నమాజు ,దువా తదితర ప్రత్యేక దైవ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ఇబ్రహీం ఖలీల్ సాహెబ్ మాట్లాడుతూ బోధనలు పవిత్ర ఖురాన్ సందేశాలను ఆచరించాలని తెలిపారు. ప్రవక్త జీవితం ఆదర్శమని సోదర భావం ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. అలాగే తోటి వారికి విశ్వాసం నమ్మకం సంరక్షణ కరుణతో సేవ చేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యాలతో మెలుగుతూ సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసియా మసీదు ముతవల్లి ఎం ఎం భాష, సెక్రెటరీ హొూండా జీలాన్, హా ఫీజ్ ఖలీమ్ , హా ఫీజ్ జాఫర్ నిర్వాహకులు జిక్రియా నాజీమ్ ,రహమతుల్లా మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి డిజిటల్ "బుక్ - క్యూఆర్ కోడ్" ఆవిష్కరించిన తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అరాచకాలకు తగిన బుద్ధి చెప్పేందుకే డిజిటల్ బుక్ ను తీసుకొచ్చారని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనా పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్'లో నమోదు చేయాలని సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్' ను ఆవిష్కరించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్'లో నమోదు చేయాలని సూచించారు. వెంటనే ఓటీపీ వస్తుందని, మళ్లీ ఎంటర్ చేయడం వల్ల యాప్ లో అప్లోడ్ అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు పెరిగిపోయాయని, వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం డిజిటల్ బుక్ ఆధారంగా వారికి చట్ట బద్ధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ కుమార్, రూరల్, పట్టణ కన్వీనర్లు కౌన్సిలర్లు, మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు, పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి

**కనేకల్లు, మేజర్ న్యూస్** : కణేకల్ మండల పరిధిలోని కె కొత్తపల్లి గ్రామంలో ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 27న జన్మించిన భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశభక్తిని అణువణువున నింపుకొని దేశ స్వాతంత్రం కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని అన్నారు. వలస పాలకులు జరిపిన జలియన్వాలాబాగ్ మారణకాండ ఆయన్ను 12 సంవత్సరాల ప్రాయంలోనే సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఆ సంఘటన భగత్ సింగ్ ను ఆలోచింప చేసిందని గుర్తు చేశారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో కరపత్రాలు విసిరి పొగ బాంబులు వేసి విప్లవం వర్ధిల్లాలి అని నినదిస్తూ పారిపోకుండా పోలీసులకు దొరికిపోయారు. తరువాత భగత్ సింగ్ కు ఆయన సహచరులైన సుఖదేవ్, రాజ్ గురులకు మరణశిక్షను విధించటం జరిగింది అని మరణశిక్షను 1931వ సంవత్సరం మార్చి 23వ తేదీన లాహోర్ జైలులో అమలు చేశారని అన్నారు. ఈ విధంగా భగత్ సింగ్ తన 23 ఏళ్ల జీవితకాలంలో భగత్ సింగ్ చేసిన పోరాటం, చూపిన తెగువ, పట్టుదల, సమాజం పట్ల ప్రేమ, బాధ్యతలు వంటి అంశాలు నేటి యువతకు ఎంత స్ఫూర్తినిస్తాయని అన్నారు. భగత్ సింగ్ ఆశల కోసం పోరాటం కొనసాగిస్తామని భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబావలి నాయకులు విజయ్, ప్రశాంత్, రవీంద్ర, భరణి తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ ఫీవర్ తో ఆసుపత్రి ఫుల్... సిబ్బంది నిల్



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు గత కొన్నిరోజుల నుండి వైరల్ ఫీవర్ వలన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కట్టారు. ఆస్పత్రి చిన్నది కావడంతో రోగులు బయట వరకు నిలబడాలన్న పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వలన డాక్టర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాదిలో ప్రభుత్వాసుపత్రికి రావాలంటేనే ప్రజలు భయపడేవారు డాక్టర్ ఎవరు అందుబాటులో ఉండేవారు కాదు. ఈ ఏడాది డాక్టర్స్ అందుబాటులో ఉన్నందువల్ల ప్రభుత్వాసుపత్రికి ప్రతిరోజు రోగుల సంఖ్య పెరుగుతున్నది, ప్రజలు చిన్నపిల్లలు ప్రతి ఒక్కరికి తలనొప్పి జ్వరము జలుబు కాళ్ళు నొప్పులతో ప్రతిరోజు వందల్లో రోగులు హాస్పిటల్ కి వస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వందలకొద్దీ రోగులు తరచూ వస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ ప్రభుత్వాసుపత్రి నందు రోగులు తగ్గట్టుగా స్టాప్ లేదు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండడం వలన ప్రభుత్వ ఆసుపత్రి పై రోగులకు ప్రజలకు నమ్మకం ఏర్పడింది. ఇదే విషయం డాక్టర్ షరీఫ్ నీ అడుగగా, సీజనల్ రోగాల వలన గత పది రోజుల నుండి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. ఆసుపత్రి నందు రోగుల తగ్గట్టుగా స్టాప్ లేనందున చాలా ఇబ్బందికరంగా అవుతున్నదని, ఒక డాక్టర్ తక్కువుగా ఉన్నారు. ఒక హెడ్ నర్స లేరు, ఇద్దరు స్టాఫ్ నర్సులు కూడా లేరు, ముఖ్యంగా చిన్నపిల్లల డాక్టర్ అసలే లేరు. మొత్తంగా 50 శాతం సిబ్బందితోనే వైద్యం ప్రజలకు అందిస్తూ ఆసుపత్రిని నడుపుతున్నామని అన్నారు. ఇది గాక భవనం కూడా చాలా చిన్నది కావడంతో రోగులకు కూర్చోవడానికి నిలబడడానికి వీలులేని పరిస్థితిగా తయారైందని అలాగే ఉన్న సిబ్బందితోనే అందరూ కలిసి వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ షరీఫ్ తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి డాక్టర్లను మరియు స్టాప్ నర్సుల సిబ్బందిని నియమించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సంపూర్ణ వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఎంతైనా ఉంది.

# సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్లు మండల కేంద్రంలోని వెలిసిన శ్రీ దుర్గమ్మ దేవి అమ్మవారు ఏడవ రోజు భక్తులకు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఉమాదేవి అమ్మ ఉదయాన్నే అమ్మవారికి గంగపూజ వివిధ అభిషేకాలు వివిధ పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం వినియోగించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అలంకరణ భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుంది ఉమాదేవి ప్రతినిత్యము అమ్మవారి ధ్యానములోనే ఉంటూ ఆ అమ్మవారి సేవకే అంకితమైంది అమ్మవారిని ప్రత్యేకంగా తమ ఇంటి వద్ద దేవాలయం నిర్మించి భక్తిశ్రద్ధలతో నిత్యము ధ్యానముతో పూజిస్తూ పూజ నిర్వహిస్తున్నారు. ఆదివారం సరస్వతి దేవిగా అలంకరణ భక్తులను ఎంతగానో ఆకర్షించింది.

## పాతూరు, కొత్తూరు అమ్మవారి శాలలో ఘనంగా దసరా వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పాతూరు కొత్తూరు అమ్మవారి శాలలో దసరా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు ఆదివారం పాతూరు అమ్మవారి శాలలో కన్యకా పరమేశ్వరి గరుడ వెంకట లక్ష్మీనారాయణ ఆంజనేయస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తూరు అమ్మవారి శాలలో వాసవి మాత స్కందమాత దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆయా అమ్మవారి శాలల ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.

## శివాలయం నూతన కార్యవర్గానికి జనసేన శైలజ శుభాకాంక్షలు





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కోదండ రామాలయ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఆదివారం దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసింది. నూతన చైర్మన్ నరేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు అనంత కుమారి, ఇతర కార్యవర్గ సభ్యులకు జనసేన వీర మహిళ ఆదరణ శైలజ శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో దేవాలయం మరింత అభివృద్ధి పథాన పయనించాలని ఆమె ఆకాంక్షించారు.

## గరుడ వాహనంపై ఊరేగిన అమ్మవారు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాలలో భాగంగా 7వ రోజు ఆదివారం అనంతపురం అశోక్ నగర్ శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మూల విరాట్ లకు తమలపాకుల అలంకరణ, ఉత్సవ విగ్రహాలకు గరుడ వాహన అలంకారం చేసినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి బద్రి తిరువీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగనాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. నయన మనోహరంగా ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.













## మహా ఛండీ శరణు శరణు...

**అక్కల్కోట్ కొల్హాపూర్ లక్ష్మీదేవి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన**

**మీనాక్షి మాత అలంకరణలో అనంతేశ్వరి**

**మధుర మీనాక్షి గా నసనకోట ముత్యాలమ్మ...**

**ధర్మకోల్ బాల్స్ అలంకరణలో రేణుక ఎల్లమ్మ**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మహా చండి శరణు శరణు ఘోషతో అక్కల్కోట్ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం మార్మోగింది. దేవి శరన్నవరాత్రుల లో భాగంగా ఏడవ రోజు మహాలక్ష్మి చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఏజీ ప్రమీలమ్మ, శనగల నాగలక్ష్మి, సెనగల చంద్రశేఖర్, నాగప్రసాద్ లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శారద నగర్ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం లో అనంతేశ్వరి అమ్మవారు భక్తులకు మీనాక్షి మాతగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు దేవరాజ్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న నసనకోట ముత్యాలమ్మ అమ్మవారు మధుర మీనాక్షి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు శేఖర్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు. ఉమా నగర్ లోని రేణుక ఎల్లమ్మ ధర్మకోల్ బాల్స్ అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.



























## కనువిందు చేసిన ఇంద్రధనస్సు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలో గత రెండు రోజుల నుండి వాతావరణంలోని మార్పులు చిరుజల్లు వలన ఆకాశం మేఘమృతమైంది పొలం పనులకు పోయిన రైతు ఏలంజి రాఘవేంద్రకు ఆకాశంలోని ఇంద్రధనస్సు కనువిందు చేసింది అని మేజర్ న్యూస్ తో తెలిపారు. ఈ సంవత్సరములోనే ఇంద్ర దాస్ తనస్సు కనువిందు చేసింది ఇది మూడోసారి అని రైతు రాఘవేంద్ర తెలిపారు. కనేకల్ మండల వ్యాప్తంగా చిరుజల్లులు కురుస్తున్నాయి.

## మల్లి ఆరోగ్యం జాగ్రత్త...
## వైసీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎంపీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మల్లి బాగున్నావా, ఆరోగ్యం జాగ్రత్త అంటూ మండల కేంద్రానికి చెందిన వైసీపీ కార్యకర్త ఓలి మల్లికార్జున్ ను మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదివారం ఆప్యాయంగా పలకరించారు. మండల కేంద్రానికి చెందిన జగనన్న సైనికుడు ఓలి మల్లికార్జన అనారోగ్యంతో బాధపడి కోలుకుంటున్నా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ ఆదివారం వారి ఇంటికి వెళ్లి మల్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. ఆరోగ్యం జాగ్రత్త అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, శెట్టూర్ వైసీపీ మండల కన్వీనర్లు హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్, సూరి ఎమ్మెస్ రాయుడు, మహిళా నాయకురాలు నాగలక్ష్మి, వైసీపీ నాయకులు సత్యనారాయణ శాస్త్రి, కురాకుల నాగేంద్ర, సజ్జలశీను, రామ్మూర్తి, కురుబ సుబ్రీ, లక్ష్మణమూర్తి, కదరంపల్లి ఆంజనేయులు, అనుమేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి మహోత్సవంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** తూముకూరు జిల్లా, పావగడ తాలూకా వై ఎన్ హొస్ కోటే లో జరిగిన వాల్మీకి జయంతి ఉత్సవానికి, వాల్మీకి బంధుమిత్రు ల ఆహ్వానం మేరకు ఆదివారం ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగయ్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణ గ్రంథకర్త, అధికవి, ఆయన అసలు పేరు రత్నాకరుడు, ఒక అడవి దొంగగా ఉన్న ఆయన, నారద మహర్షి ఉపదేశంతో రామ, రామ అని తపస్సు చేసి, వల్మీకి నుండి బయటికి వచ్చి, వాల్మీకి గా మారారు. సీత కు ఆశ్రమం ఇచ్చి, రాముని కుమారులైన కుశ, లవలకు రామాయణం బోధించి అది కవి గా గౌరవం పొందారు. ఈ ఉత్సవానికి తలారి రంగయ్య భారీగా తరలివచ్చిన వాల్మీకి బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజకుమార్, రూరల్ కన్వీనర్ బోయ సూర్యనారాయణ, శ్రీనివాసులు, ప్రతాప్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే జాషువా ఆశయం..

### వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో జాషువా జయంతి సభ

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** సమాజంలోని అసమానతలు రూపుమాపి సమసమాజం వైపుగా అడుగులు వేసే ఆశయంగా గుర్రం జాషువా సాహిత్యం సాగిందని వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో యస్.యస్. బి.యన్ కళాశాలలో ఆదివారం జరిగిన గుర్రం జాషువా జయంతి సభలో వక్త, సాహిత్య విమర్శకులు డా. కల్లూరి ఆనందరావు పేర్కొన్నారు. విశాంత ఉపకులపతి , వేమన పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సభ కొనసాగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ సమాజ స్థితిగతులను పద్యం ద్వారా ఎలుగెత్తి ప్రజలను చైతన్యవంతం చేయడంలో జాషువా కృషి అనన్యమైనదని అన్నారు. మరో వక్త డా.అప్పిరెడ్డి



హరినాథరెడ్డి వేమన జాషువాలను తులనాత్మకంగా విశ్లేషించారు. ఇరువురు కవులు తాము ఏ వర్గాలను విమర్శించారో ఆ వర్గాలు సైతం వీరి ప్రతిభను గుర్తించేలా చేసారని అన్నారు. సమాజ పురోగతికి వీరి సాహిత్యం చేదోడుగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పద్యగాయకులు వేంకటేశ్వర ప్రసాద్ జాషువా పద్యాలను గానం చేసారు. కార్యక్రమంలో ఆచార్య లక్ష్మీనారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పౌండేషన్ సభ్యులు లోకన్న కృష్ణారెడ్డి, నాగాశేషారెడ్డి, కవులు సురేష్, రియాజ్ అహమ్మద్, జూటూరు షరీఫ్, మధురశ్రీ, వన్నప్ప, వీరభద్రప్ప, టి.వి రెడ్డి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో శ్రీ మహాఛండీ అలంకరణలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలోనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, ఊరి మారెమ్మ ఆలయంలో, శ్రీ కొల్హాపూరి ఆలయంలో బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ మహా చండీ, శ్రీ కాళరాత్రి అలంకరణలో పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హొమాలు అనంతరం అమ్మవారికి శ్రీ మహా చండీ దేవి, శ్రీ కాళరాత్రి దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణతో దుర్గామాత పూజలు అందుకుంటారనీ, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.



## వాల్మీకి విగ్రహం పై కప్పు ఏర్పాటుకు విరాళం

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాత టవర్ క్లాక్ వద్ద ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి విగ్రహానికి దాతల విరాళాలతో పై కప్పు ఏర్పాటు చేయాలని సంక్షేమ సేవా సమితి తీర్మానించడంతో రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప తన వంతుగా రూ.10,116 లు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి విగ్రహం పై కప్పు ఏర్పాటులో ఎలాంటి విమర్శలకు తావ్వివకుండా, జాగ్రత్తగా పనులు చేయాలని వాల్మీకి సంఘం సభ్యులకు సూచించారు. పై కప్పు ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకారం అందించాలని కోరారు. దీంతో ఆర్మీ విశ్రాంత ఉద్యోగి జోగప్ప, నాయకుల మేస్త్రీ మారెన్న, నాయకుల మల్లికార్జున, కెంచానపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, కెంచానపల్లి గోవిందు లు తమవంతుగా రూ.5,116 లు చొప్పున విరాళం సేవా సమితి అధ్యక్షులకు అందజేశారు. అలాగే బోయపాటి ప్రకాష్ కూడా తనవంతుగా రూ.2,222 లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ టైలర్ రఘు, తలారి రాజప్ప, తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మనుషుల్ని చంపగలరేమో కానీ వారి ఆశయాలను చంపలేరు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీశ్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని బిటీ పక్కిరప్ప భవన్ నందు స్వతంత్ర సమరయోధులు యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీశ్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు, అదేవిధంగా ఉరికంబాన్ని చిరునవ్వుతో నవ్వి ఉరితాడును పూలమాలగా ధరించి భారతదేశంలో ఉండే ప్రతి యువతకు ఆదర్శంగా ఉన్న యువకిషోరని జయంతి ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట నాయక్, నియోజకవర్గం కోశాధికారి అఖిల్ కుమార్, పట్టణ సహాయ కార్యదర్శి మధు, శ్రీకాంత్, రాము, ముస్తఫా, మహేంద్ర, అనిల్, హరి, వేణు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మంజు తారక్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలధపల్లి పంచాయతీ కనకనపల్లి గ్రామంలో కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ టిడిపి నాయకులు రామకృష్ణ, డీలర్ తిప్పేస్వామి,మాజీ డీలర్ శివన్న, మాజీ వార్డ్ మెంబర్ తిప్పేస్వామి, రామచంద్ర, టిడిపి బిజెపి జనసేన కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తిలక్ మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



## వృద్ధులకు దుస్తుల పంపిణీ

మడకశిర, రూరల్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామములో ఉన్న శ్రీ వేంకటేశ్వర వృద్ధాశ్రమం వద్ద ఆదివారం బెంగళూరు పట్టణానికి చెందిన కిరాణా వ్యాపారి శ్రీ కరుణాకర గుప్త తన భార్య లేట్ పద్మ, కూతురు లేట్ భవ్య వర్ధంతి సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో వారు ఆశ్రమం లోని వృద్దులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వృద్దులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి. పండ్లు స్వీట్లను వారు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆశ్రమం అధ్యక్షులు తిమ్మా రెడ్డి దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ట్రంప్ టారిఫ్‌లతో దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం

### - సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :భారత దేశంపై ట్రంప్ విధిస్తున్న టారీఫ్‌ల తో తీరని నష్టంతో పాటు దేశ ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. 'ట్రంప్ టారీఫ్ టెర్రరిజం భారతదేశంపై ప్రభావం' అన్న అంశంపై సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుల్లో వి.రాంభూపాల్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ట్రంప్ రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారతదేశంపై టారీఫ్‌లను విధిస్తూ పోతున్నాడని తెలిపారు. ఇప్పటికే అనేక దిగుమతులపై 25 శాతం వరకు టారీఫ్ విధించగా, తాజాగా ఫార్మా దిగుమతులపై వంద శాతం టారీఫ్ విధించడంతో దేశంలో ఫార్మ రంగంపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. గత కొన్ని రోజుల క్రితం హెచ్1 బి విసాలపైనా పది లక్షల డాలర్లు పన్ను వేయడం జరిగిందన్నారు. భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ట్రంఫ్ టారీఫ్‌లపైన టారీఫ్‌లు విధిస్తూపోతున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరముందని రాంభూపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప, కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, జిల్లా నాయకులు రామాంజినేయులు, నగర నాయకులు ప్రకాశ్, , రామాంజినమ్మ, మసూద్ పాల్గొన్నారు.

## డబల్ బీన్స్ ఆకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవి మాత..



మడకశిర మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ లోని సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో ప్రసిద్ధిగాంచిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా పండుగ నవరాత్రుల సందర్భంగా..వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో దేవత రూపంగా ఆకార అలంకరణలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా..ఆదివారం రోజు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని నిర్వాహకుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు,డబల్ బీన్స్,పెద్ద చిక్కుడు విత్తనాలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ..ఈ నవరాత్రుల్లో నవ రూపాలలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం. ఆరోగ్యం ఐశ్వర్యం, చిరస్మరణీయ అనుభూతి పొందుతారని భక్తులకు వివరించారు.

## వారాహి దేవి అలంకరణలో శ్రీ అంబాభవాని మాత



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్ లో ఉన్న శ్రీ అంబాభవాని దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం వారాహిదేవి అలంకరణలోశ్రీ అంబాభవాని మాత భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు దంపతులచే కుంకుమార్చన నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోస్వకులసాలి సమాజం సభ్యులు, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొనీ అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

# భారత గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన మోదీ

### - మోదీ అరుదైన చిత్రాలు ప్రదర్శన - మంత్రి సత్యకుమార్ యాదవ్

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జననం నుండి నేటి వరకు ఆయన జీవన ప్రయాణాన్ని ప్రతిబింబించే అరుదైన చిత్రాలు, అలాగే ఆయన నాయకత్వంలో అమలు చేయబడిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రదర్శనను ధర్మవరం ఎన్టీఆర్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% మన దేశ ప్రగతికి, పేదల సంక్షేమానికి, రైతుల అభ్యున్నతికి, మహిళల సాధికారతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేసిన పథకాలు చరిత్రాత్మకమైనవి. ప్రధానమంత్రి జనధన్ యోజన ద్వారా పేదలకు బ్యాంక్ ఖాతాలు, ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఆర్థిక సాయం, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా శుభ్రత %-% ఇవన్నీ దేశవ్యాప్తంగా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయి అని అన్నారు. అలాగే%-% నరేంద్ర మోదీ సాధారణ కుటుంబంలో పుట్టి, దేశ అత్యున్నత పదవికి చేరిన ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన జీవన త్యాగం, కష్టపడే ధోరణి, ప్రజల పట్ల ఉన్న అంకితభావం మనందరికీ ఆదర్శప్రాయం. పేదల కష్టాలు తీర్చేందుకు, సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపేందుకు మోదీ సంక్షేమ పథకాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయి అని హృదయపూ



ర్వకంగా పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో మోదీ చిన్ననాటి కష్టాలు, ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలు, ప్రధానమంత్రిగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచిన ఘనతలకు సంబంధించిన ఫోటోలు, వివరణలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, చెన్నా ఆదినారాయణ, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఆకులేటి వీరనారప్ప, గుండ పుల్లయ్య, నాగరత్నమ్మ, శారదమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ మీటింగ్

### - హాజరైన మిషన్ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్

మడకశిర, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీకి చెందిన కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ మీటింగ్ కార్యక్రమం ఆదివారం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి తో పాటు.రాయలసీమలోని ఎనిమిది జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడి పంటను రైతులకు కిలోకు 4రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, 8 రూపాయలకు కంపెనీలు చెల్లించాలని మొత్తం కిలోకి రూపాయలు 12 చొప్పున కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం కంపెనీలు రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కంపెనీలు రైతులకు రావలసిన డబ్బులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం తగినంత సరఫరా చేయడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర పథకాలు



రైతులకు సమగ్రంగా చేరేలా చేయడం కోసం బీజేపీ కార్యకర్తలు గ్రామస్థాయి వరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాయలసీమలో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు పి. సురేందర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఇంచార్జ్, ఎస్ చంద్రశేఖర్, శరత్ కుమార్ రెడ్డి,కిరణ్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అనిత,రాయలసీమ జిల్లాల జిల్లా అధ్యక్షులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీ దేవిగా శ్రీ విజయ చౌడేశ్వరి దేవి..

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని యల్లనూర్ విజయ చౌడేశ్వరి అమ్మవారు రోజుకో అలంకారంలో దర్శనమిస్తుంది. ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబరు2 వరకూ జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం మహాచండిగా భక్తులను అమ్మవారు అనుగ్రహిస్తోంది. ఈ అలంకారంలో ఉన్న అమ్మవారిని



దర్శించుకుంటే మనసులో ఉన్న కోర్కె నెరవేరుతుందని భక్తుల విశ్వాసం. చండీదేవిని దయగల రూపంలో ఉన్నప్పుడు ఉమా, గౌరీ, పార్వతి, హైమవతి, శతాక్షి, శాకంభరీ దేవి, జగన్మాత, భవాని అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు ఆమెను దుర్గ, కాళి , శ్యామ, చండీ, చండిక, భైరవి పేర్లతో పిలుస్తారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

### - 21 మంది జూదారులు అరెస్ట్

### - రూ.79,300 నగదు స్వాధీనం

తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని పలుచోట్ల పేకాట స్థావరాలపై రూరల్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా పోలీసు వివరాల మేరకు మండల పరిధిలోని చుక్కలూరు పరిసర ప్రాంతాల్లో గ్రానైట్ పరిశ్రమల లో పేకాట నిర్వహిస్తున్న 8 మంది జూదార్లను ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.31 వేలు నగదు,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పెన్నానది కొత్త బ్రిడ్జి కింద కంపచెట్ల లో జూదారులను ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 10,930 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పట్టణ పరిధిలో సిపిఐ కాలనీ చివర్లు జూదం నిర్వహిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 37,370 నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పలుచోట్ల అరెస్ట్ అయిన జుదారులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ సిఐ తెలిపారు.



# అన్యాయంగా మా స్థలాన్ని ఆక్రమించుకున్నారు..

## - న్యాయం చేయాలని కోరుతున్న బాధితురాలు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నగరంలోని అశోక్ నగర్ సర్వే నెంబర్ 2134 లో ప్లాట్ నెంబర్ 22, ఇంటి నెంబర్ 12 -1- 350 లో మా తాత లేట్ సిఎస్. ఫక్రుద్దీన్ భార్య లేట్ సిఎస్. మస్తాన్ బి లకు నలుగురు కుమారులని, వీరికి చెందిన 5.64 సెంట్ల స్థలం ఉందని తెలిపారు. అందులో ముగ్గురు కలసి మేము ఊరిలో లేని సమయంలో మా అవ్వకు విషయం చెప్పకుండా, మాకు తెలియకుండా మా స్థలాన్ని, మా చిన్నాన్నలు ముగ్గురు కలసి వారి పేరుమీద రిజిస్టర్ చేయించుకున్నారని తెలిపారు. విషయం తెలిసిన తర్వాత మేము 2021లో కోర్టును ఆశ్రయించడం జరిగిందని బాధితులు సిఎస్. రజియా, సిఎస్ దాదా ఖలందర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ ఆస్తి కోసం తాము 2021 లోనే కోర్టును ఆశ్రయించడం జరిగిందని, అందుకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ నెంబర్ 263/ 2021.. 1088/ 2021 గా ఇచ్చిందన్నారు.. అయితే మా చిన్నాన్నలు మోసం చేసి 2022 డిసెంబర్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొన్న స్థలంలో 1.88 సెంట్లను రాయచూరు బాబా ఫక్రుద్దీన్ అనే అతనికి అమ్మడం జరిగిందన్నారు. కోర్టులో ఉన్నదని తెలిసికూడ రాయచూరు బాబా ఫక్రుద్దీన్ ఆ ఇంటిని కొనడమే కాకుండా, ఇప్పుడు పడగొట్టి అక్కడ ఇంటిని నిర్మించాలని చూస్తున్నారన్నారు. కానీ కోర్టు తుదితీర్పు ఇచ్చేంత వరకూ ఎవ్వరూ ఆ ఆస్తిపై క్రయ విక్రయాలు గానీ ఎలాంటి నిర్మాణాలు గానీ చేయకూడదని తెలిపిందని, మా చిన్నాన్నల సహకారంతో కోర్టులో ఉన్న స్థలాన్ని రాయచూరు బాబా ఫక్రుద్దీన్ కొనడమే కాకుండా రాజకీయ పలుకుబడితో ఇప్పుడు ఆ ఇంటిని పడగొట్టి, కొత్త నిర్మాణాలు చేపట్టాలని చూస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదని ఖలందర్ తెలిపారు. ఈ సమస్యపై తాము జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనీ, దయచేసి అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

# జేశాప్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి,విప్




అనంతపురము రూరల్, అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానం వేదికగా జేశాప్ ఆధ్వర్యంలో జరగనున్న క్రికెట్ టోర్నీ పోస్టర్ ను ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్,రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు వేర్వేరుగా ఆవిష్కరించారు.జర్నలిస్టుల స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్)ఆధ్వర్యంలో అక్టోబర్ 5 నుంచి 8 వరకు జరుగుతున్న జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ను వారు ఆవిష్కరించారు.రాష్ట్రంలోని క్రీడా జర్నలిస్టులను ఒక వేదికపైకి తీసుకువచ్చి 13 జిల్లాలు,16 టీం లు,4 రోజులు పాటు జేశాప్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీలో పాల్గొనుండటం అభినందనీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్,జిల్లా గౌరవ అధ్యక్షుడు రేపటి రామాంజనేయులు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జగదీష్,జిల్లా అధ్యక్షులు రవి,జిల్లా ఉపాధ్యక్షుడు కుళ్ళాయి స్వామి పాల్గొన్నారు.

# మహతి లలిత సంగీత పాఠశాలలో సంగీత సత్సంగం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రెండవ రోడ్డు మహతి లలిత సంగీత పాఠశాలలో సంగీత సత్సంగం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ స్టార్ నటశేఖర కృష్ణ నటించిన చిత్రాలలోని పాటలు గాయనీ గాయకులందరూ పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత మహీధర్, ఎంపీ శ్రీనివాసులు, టీచర్ శ్రీనివాసులు, లంకా ప్రసాద్, నాగరాజు, ఈశ్వరయ్య, మాధవి, రమా రెడ్డి, సావిత్రి, ఆశ, రాధ, ఆంజనేయులు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా ప్రొఫెసర్ కె సుధాకర్ బాబు విచ్చేశారు.

# ఘనంగా ముగిసిన ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్

## - క్రీడలు యువతకు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం అందిస్తాయి - మంత్రి సత్యకుమార్ యాదవ్







శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం (సెప్టెంబర్ 17)ను పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్‌ను జిల్లా బీజేపీ కార్యదర్శి దోలా రాజారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం తుది పోటీలు ఉత్కంఠభరితంగా జరుగగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపడం వల్ల వారు శారీరకంగా దృఢంగా ఉండటమే కాకుండా మానసికంగా ఉల్లాసభరితంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని పేర్కొన్నారు. క్రీడలు ఒకరి భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడతాయని, క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ వస్తువులను వినియోగించాలనే సంకల్పాన్ని అందరితో చేయించారు. తుది పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగి క్రీడాకారుల ప్రతిభకు ప్రేక్షకులు ఆకట్టుకున్నారు. విజేతలుగా నిలిచిన వారికి మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ప్రోత్సాహక నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ప్రథమ బహుమతిని డాక్టర్ మదనమోహన్, ఆదినారాయణ సాధించగా, వీరిని మంత్రి ప్రత్యేకంగా సన్మానించారు. ద్వితీయ బహుమతి విజేతలైన విజయ్, గుణలకు రూ.7000 నగదు బహుమతి, మెమెంటోలు, తృతీయ బహుమతి గెలుచుకున్న పురుషోత్తం, చైతులకు రూ.5000 నగదు, మెమెంటోలు, నాలుగవ బహుమతి సాధించిన దోలా రాజారెడ్డి, నరేంద్రలకు రూ.3000 నగదు బహుమతి, మెమెంటోలు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభను అభినందించిన మంత్రి, క్రీడలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించడానికి తాను కట్టుబడి ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకులు అం బటి సతీష్, సాకే ఓబులేసు, టిడిపి నాయకులు సబ్ జైలు వెంకటేష్, ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు శంకర్, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు జింక చంద్ర, గొట్లూరు చంద్ర, నగేష్ పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు వీడకపోతే ఉధృత పోరాటాలు

## -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ఉధృత పోరాటాలు చేయనున్నట్లు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు.అనంతపురం నగరంలో జరుగుతున్న సిఐటియు 11వ అనంతపురం జిల్లా మహాసభలు ఆదివారం రెండవ రోజుతో ముగిశాయి. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సభకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఆఫీస్ బేరర్స్ హాజరయ్యారు. మహాసభలకు మద్దతుగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి హాజరయ్యారు. కార్మికుల సమస్యల పై తీర్మానాలను ప్రవేశపెట్టారు ప్రధానంగా ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 13 గంటలు పని విధానానికి అసెంబ్లీలో తీర్మానించడం, మహిళలు రాత్రిపూట డ్యూటీ చేయమనడాన్ని వ్యతిరేకించారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇస్తూ రెగ్యులర్ చేయాలని తీర్మానించారు. అనంతపురం జిల్లాకు కల్పవృక్షంగా ఉన్న ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్ఎను రెన్యువల్ కోసం పోరాటం చేయాలని తీర్మానించారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణ, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు డిమాండ్ చేశారు.అనంతరం 59 మందితో సిఐటియు జిల్లా నూతన కమిటీని, వారిలో 19 మందిని ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆర్.వి.నాయుడు, గోపాల్, వెంకటనారాయణ, రామాంజినేయులు, ముర్తుజా, శ్రీనివాసులు, రమాదేవి, శకుంతల, శివ ప్రసాద్, నాగభూషణం, సాకే నాగరాజు, నాగార్జున రెడ్డి, ఏటిఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# మహా చండిదేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మ స్వామి అమ్మవారు

కొత్తచెరువు, మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ స్వామి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా 7వ రోజు పెద్దమ్మ స్వామి భక్తులకు మహా చండి దేవి రూపంలో దర్శనమిచ్చారు. పురోహితులు అమ్మవారిని ప్రత్యేక పూలు, కూరగాయలుతో అలంకరించారు. భక్తులు అమ్మ వారికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



# డిజ్జి యాప్‌ను లాంచ్ చేసిన మంత్రి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆయుష్ వైద్యానికి సంబంధించిన డిజ్జి యాప్ ను కంపెనీ ప్రతినిధుల మధ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం నగరంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఆయుష్ వైద్యం నాచురోపతి,యునాని,సిద్ధ మరియు హెూమియోపతి) చేరువ చేసేలా (డిజ్జి యాప్) వెబ్సైట్ తయారుచేసిన కంపెనీ సీఈవో దాకవరపు సురేష్ ను అభినందించారు. డిజిటల్ యుగంలో ఆన్లైన్లో వైద్యం అనేది చాలామందికి ఉపయోగపడుతుందని ఎవరైనా ఆయుష్ చికిత్సలను కోరుకునే వారికోసం వైద్యులచే వైద్యసేవల కొరకు తయారు చేయబడిన ఒక ఆన్లైన్ వేదిక గొప్ప ప్రయత్నమని అయన అభిప్రాయపడ్డారు. వైద్యులు సూచించిన మందులను కూడా కొరియర్ పద్ధతిలో ఇండియా వ్యాప్తంగా వారి ఇంటి వద్దకే చేర్చడం ద్వారా వారికి ప్రధమంగా ఆయుష్ వైద్యం దగ్గర చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిజ్జి నేచరే హెల్త్ అండ్ వెల్నెస్ హాస్పిటల్ బెంగళూరు హెడ్ డాక్టర్ రజిత యాదవ్,గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.